316023

Reg. No. 1118. విడిపత్రిక అణన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 27-3-1944 No. 299

రుమేనియా నూనెకై పరుగు

జెకోస్లావేకియా సరిహద్దులకు 65 మైళ్ల దూరంలో సోవియటు సేనలు

మాస్కో, మార్చి 25:

ప్రాస్కురావు అను ప్రధాన రైల్వేజంక్షను రష్యాసేనల వశమైనదనియు, రష్యాసేనలు 1939 సంవత్సరం పూర్వముయున్న జెకోస్లావేకియా సరిహద్దులకు 65 మైళ్ల దూరమునను, కార్పేతియను పర్వత శ్రేణులకు 40 మైళ్లదూరమున నున్నవనియు సోవియటు యుద్ధశాఖ వారు ప్రకటించుచున్నారు.



మార్షలు కొనవుసేనలు ఒక వైపునుండి మార్షలుజుకోవుసేనలు మరొక వైపునుండి త్వరిత గతిని పురోగమనం సాగిస్తున్నందున, ఈ రెండుసేనలమధ్య చిక్కుకొనియున్న కొన్ని లక్షలమంది శత్రుసైనికులకు విషమపరిస్థితి సంభవించినది. యుద్ధారంభమున రష్యాపై దండయాత్రను నాజీసేనలు ఈదేశమునందే ప్రారంభించినవి. ఆప్రదేశమునకు ఈవారమున జర్మనుసేనలు నెట్టబడినవి. జర్మను పోలిష్ రాజ్యభాగాలు సోవియటుసేనల కనుచూపుమేరలో నున్నవి. మహాప్రవాహమువలె వచ్చుచున్న ఈరభ్యాసేనలకు అడ్డు తగిలి పురోగమనపు వేగమును తగ్గింప జేసరలు మాన్‌స్టీనుగారు శాయశక్తుల ప్రయత్నించుచున్నాడుగాని వారి ప్రయత్నము లన్నియు పూర్తిగ విఫలమై పోవుచున్నవి.

మార్షలు కొనవుసేనలు 25 మైళ్లముఖమున స్టానిస్లావోవ్కా జంక్షనువైపునకు మార్షలు జుకోవుసేనలు కెమెంట్సు పోడలస్కు నగరములవైపునకు పురోగమనం సాగిస్తున్నవి. మార్షలు జుకోవుసేనలు ఈరెండు నగరములు స్వాధీనపరచుకొనినచో నీస్టరునది ఎడమతీరమున సుమారు 70 మైళ్ల విస్తీర్ణమగు ప్రదేశం రష్యనుల వశమగును.

యుద్ధపు ప్రాముఖ్యం

బెసరేబియాలో జరుగుచున్న ఈయుద్ధం మిగుల ప్రాముఖ్యమైనదిగ పరిగణింపవచ్చును. ఈయుద్ధం ఫలితంగ రెండు అంశములు నిర్ణయమగును. నీస్టరునది అవలభాగమున రష్యనులు ఎంతటి బలమును సమకూర్చుకొని యుద్ధ కార్యమునకై ఉపయోగింపగలరనుట మొదటి అంశము. నీస్టరు ప్రుత్నదుల మధ్య ఎంత త్వరితంగ జర్మనులు తమ సేనలను పునర్నిర్మించుకొని నిలువబడగలరనుట రెండవ అంశము. రుమేనియ సరిహద్దులను రక్షించుటకై ఎంతటి బలమును సమకూర్చుకొన జర్మనులకు శక్తియున్నదో ఇప్పుడు నిరూపణమగును.

రుమేనియా నూనెగనులకై పోరాటం

రుమేనియాలోని నూనెగనులకై జరుగుచున్న ఈ యుద్ధంలో రుమేనియా సరిహద్దు యందున్న ప్రుత్నదిని మార్షలుకొనీవు

2 వ పేజీ చూడుడు

రెండవ రంగం త్వరలోనే?

చర్చిల్ సూచన

లండన్, మార్చి 24:

పార్లమెంట్ గ్లేయువర్ వైమానికుల విన్యాసాన్ని సమీక్షిస్తూ అమెరికను బలములు నైపుణ్యాన్ని సేకరించి వారినుద్దేశించి చర్చిల్ ప్రధాని ఇట్లనెను:-"త్వరలోనే శత్రువుపై గట్టిదెబ్బతీసే అవకాశం మీకు లభ్యమవుతుంది. మహత్తరమగు అమెరికను ఆదర్శానుసరంగా మీరు ప్రవర్తించి సర్వ సుఖశాంతి ప్రపంచ నిర్మాణానికి తద్వారా పునాదులు వేసిన వారవుతారు."

పార్లమెంటుకు భారతీయ అభ్యర్థి

కాంగ్రెసువాది ధనీరామ్ ఆలోచన

బర్మింగ్‌హామ్, మార్చి 24:—

ఈ నగరంలోని భారత మండలి కార్యదర్శి డాక్టరు ధనీరామ్ ఇండియా సమస్యపై పార్లమెంటుకు అభ్యర్థిగా నిల్వబోతున్నాడు. కామన్‌వెల్తు పార్టీ ధనీరామ్‌గారిని అభ్యర్థిగా నిల్వవచ్చును. లేదా ఇండిపెండెంటు సోషలిస్టుగా ధనీరామ్‌గారు నిలుస్తారు. వీరు నియోజకవర్గాన్ని ఇంకా నిర్ణయం చేసుకోలేదు.

ఇంగ్లాండుకు రాకపూర్వం వీరు ఇండియాలో సంయుక్త రాష్ట్రాలలో కాంగ్రెసు వాదిగా ఉండిరి. బొంబాయిలోని భారతీయ జనరలు ఆసుపత్రిలో మెడికల ఆఫీసరుగా కొంతకాలం పనిచేసిరి.

కాంగ్రెసు గ్రంథాలయం

అసెంబ్లీలో అడ్జర్నమెంటు తీర్మానం

ఢిల్లీ, మార్చి 25:—

కె. యస్. గుప్తగారు (కాంగ్రెసు) అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదనకు నోటీసిచ్చిరి. అలహాబాదులో 18 నెలల క్రిందట ప్రభుత్వమువారు సీలువేసిన అ. భా. కాంగ్రెసు సంఘం రికార్డులు గ్రంథాలయం తెరచిచూడగ అంతయు చెదలు తినేసి చెడిపోయినందున, దానిని కాపాడు జాలనందుకు ప్రభుత్వ చర్యను విమర్శింపదలచిరి. అ. ప్రె

మదరాసులో ఫిరంగుల ప్రాక్టీసు

మదరాసు నగరంలో 27 వ తేది రాత్రి 8-30 గంటలనుండి 9-0 గంటల వరకు, విమానధ్వంసక ఫిరంగులు ప్రాక్టీసు కొరకు ప్రేల్చబడును.

S. S. S.

గుర్రపు పందెముదారులకు నలహా!

మీరు మోజుపడిన గుర్రంవల్ల

పందెంలో లాభం రావచ్చు రాకపోవచ్చు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లవల్ల

తప్పకుండా లాభం వస్తుంది!

కొన్ని సర్టిఫికెట్లను కొనండి.

AAS S. S. S 21

కేంద్రప్రభుత్వానికి విషమపరిస్థితులు?

ఆర్థికచట్టాన్ని తోసివేయడానికి ప్రతికూలపక్షముల తీవ్రకృషి

నామినేటెడ్ సభ్యుల అప్రయోజకతవల్ల ప్రభుత్వపక్షానికి క్లిష్టసమస్యలు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, మార్చి 25:—

అసెంబ్లీలో ఆర్థికచట్టా, రైల్వేబడ్జటుల చర్చలందు, ప్రభుత్వంవారు నామినేటుచేసిన సభ్యులనుగూర్చి ప్రభుత్వంవారు పునరాలోచన చేయవలసిన అవసరం వచ్చినట్లుంది. వారు 19 మంది గలరు. వారిలో జోషిగారు (కార్మిక) ప్యారిలాలు, శివరాజుగార్లు (నిమ్నజాతి) ఆంతోని (ఆంగ్లో ఇండియను) సర్ హెన్రీచిగ్డుపను (యూరోపియను వాణిజ్యం) ఛాట్జీ (దేశీయ క్రైస్తవ) ప్రతినిధులుతప్పితే మిగిలిన 13 మంది సభ్యులు పథకరాకపోవడమో, వస్తే గొప్పకొల్లా గ ప్రభుత్వసభ్యుల ననుసరించి వోటు చేయడమో చేస్తున్నారుగాని, చర్చలలో పార్లమెంటులేదు; స్టాండింగు కమిటీ సభ్యత్వాలకు ప్రాకులాడుచుందురు. వీరు చర్చలలో పాల్గొనజాలకున్నందున ప్రభుత్వంవారి వాదమునకు బలం బాలక, కేవలం ప్రభుత్వ సభ్యులు మాత్రం మాట్లాడుటతో ముగియుచున్నది. అందుచే వచ్చే సమావేశానికైన నామినేటెడు సభ్యులలో మార్పు చేయాలని ప్రభుత్వంవారాలోచిస్తున్నారు.

ఆర్థిక చట్టం 27 వ తేదీన ఓటుచేయబడు నపుడు నిరాకరింపబడునాయని సందేహంగా నుంది. కాంగ్రెసువారు 26 గురు, లీగు 24 గలరు స్వతంత్రులలో హుసేను బాయి లాల్జీ, చౌదరీ అబ్దురు రషీదుగార్లు ప్రతికూలంగా నుంటామన్నారు. ప్రభుత్వంవారుగూడ తమ అనుకూలురగ నందరిని ఆనాటికి ప్రోగుచేయ ప్రయత్నించుచున్నారు. జమ్మదాసు మొహతా మున్నగువారు 7 గురు స్వతంత్రులు, 8 గురు యూరోపియనులు తమకే టిటిస్తారనిప్రభుత్వంవారనుకొంటున్నారు. అట్లయినచో వారికి 62, ప్రతికూలురకు 62 వోట్లువచ్చి, జోషిగారో ఎవరో తటస్థులుగ నుంటేనూ లేక, ఒకరిద్దరు ప్రభుత్వపక్షీయులు రాకుంటేను చట్టం నిరాకరింపబడగలదు సభ్యులను తోలుకవచ్చుటకు "కొరడాలు" బాగా పనిచేస్తున్నాయి

679 సంస్థానాలు 200 అగును

రాజుగారి అనుమతి

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, మార్చి 25:—

ఇండియా లోనున్న స్వతంత్ర సంస్థానాలను 679 నుండి 200 కు తగ్గించే క్రొత్త చట్టానికి రాజుగారు యీవారం అనుమతిచిరి. నరేంద్రమండలిస్థాయిసంఘం భేటికు వచ్చిన రాజులు, మంత్రులతో ప్రసంగించగా, ఈ చట్టంవలన నష్టపోవు చిన్నసంస్థానాధీపులు అన్నివిధాల ఈచట్టాన్ని ఎదిరించి రాజప్రతినిధికి పార్లమెంటుకి రాజుగారికి విన్నవించి, అవసరమయితే కోర్టులలో కేసువేసి, లండనుకి రాయబారం వెళ్లి ఎదిరించాలని చూస్తున్నట్లు తెలియుచున్నది

సంస్థానాలను పరిపాలనా సౌకర్యాల కొరకు కలిపేసే స్కీమును న. మం. స్థాయి సంఘంవారుకూడ ఆలోచిస్తున్నారు.

భూపాలు నవాబుగారు తనసంస్థానంలో హైకోర్టు తీసేసి దాని అధికారాలు జూడిషియలు కమిటీకి ఒప్పగించిన ధర్మానాన్ని రాజు డిపార్టుమెంటు విమర్శిస్తున్నారు. రాజప్రతినిధియను గవర్నరుజనరలు బ్రిటిషు ఇండియాలో హైకోర్టు అధికారాలను తీసేసి శాసనం గావించినపుడు నరేంద్రులట్లు చేసినపుడు ఎట్లు ఆక్షేపించగలడని నరేంద్రులంటున్నారు దీనిగూర్చి హడావిడి జరుగును.

గడియారాలు మరమ్మతు చేసే జాత్యాంధుడు

సూరతు, మార్చి 25:

సూరతు నగరంలో గడియారాలు బాగుచేసే గుడ్డివుసిషి వొకడున్నాడు. అబ్దుల్ దావూద్ భాయ్ అబ్దుల్ తయాబ్ కసుభాయ్ అనే జాత్యాంధుడు గడియారాలు, ఎలెక్ట్రికుపంపులు, స్టౌవులు మొదలైన సామానులను మరమ్మతు చేయగలడు. దావూద్ భాయి గడియారపు ధ్వనినిబట్టి గడియారం సరిగా పనిచేస్తున్నదో లేదో చెప్పగలుగుతాడు గడియారం ముళ్లను చేతితోతడివిచూసి, టైము ఎంతో టంచన్‌గా చెప్పుతాడు. ఇతడికి సొంత గడియారం కొకటుంది. కాని, దానికి గ్లాసువుండదు. గుడ్డివాడు కాకపోతే గడియారాల మరమ్మతులో తానింతటి చాకచక్యం కనబరచ గలవాణ్ణి కానని దావూద్ భాయ్ వుద్దేశం.

బాల్కన్ రాజ్యాలలో అత్యావసర చర్యల విషయమై అక్కడి పరిపాలన సమస్యల విషయమై, సర్ మేట్లాండ్ విల్సన్‌గారు ముఖ్యులతో సంప్రజించిరి.

బాల్కన్‌లో నాజీ ప్రాపకం

హిట్లర్ షరతులకు బల్గేరియా సమ్మతి

రుమేనియాలో విపులసైనిక సమీకరణ

బాల్కన్ రాజ్యాలను నాజీలు తమ ఆక్రమణ క్రిందకు తీసుకొని విపులంగా సైనిక సన్నాహములను చేయుచున్నారు. బల్గేరియా 'రీజన్సీ' హిట్లర్‌కు లొంగిపోయింది. హంగరీలో నాజీలు పూర్తిగా తమ ఆధిపత్యాన్ని నెలకొల్పుకున్నారు.

లండన్, మార్చి 25:

బల్గేరియా హిట్లర్ కోరికలన్నిటికి సమ్మతించినదని విషయజ్ఞులైన సోఫియావర్గముల ద్వారా తెలిసిందని మాస్కో రేడియోలో ప్రకటించిరి. హిట్లర్ కార్యాలయానికి బల్గేరియా రీజెన్సీ కౌన్సిల్ (పరిపాలకవర్గం) వారు వెళ్లివుండిరనీ, బల్గేరియా సైన్యాన్ని పునర్నిర్మాణంచేసి దానిని హిట్లర్ కోరినట్లు విని యోగించేటందుకు వారు అంగీకరించిరనీ, ఆ ప్రకటనలో తెలియపరచుడమైనది.

రుమేనియా, ఉత్తరగ్రోబ్రుజా ప్రాంతములలోకి బల్గేరియా సైనికదళములను పంపించవలెనని ఒడంబడిక కుదిరింది.

రుమేనియాలో సైన్యసమీకరణ

న్యూయార్క్, మార్చి 25:

ప్రాథమిక సైనిక శిక్షణకు లోనైవున్న యువకులనందరినీ, ఇన్‌స్పెక్టర్లను సేనానులను సైన్యంలోకి సమీకరించే దానికి రుమేనియాలో సన్నాహము జరుగుచున్నది.

లండన్, మార్చి 24:

హంగరీలో నికోలస్ కాలే ప్రధానిగా వుండెగానే జర్మనులు చాల విమానాశ్రయాలను కాలే అంగీకారంతోనే వశపరచుకున్నారని జెక్ వర్గాలద్వారా తెలుస్తున్నది. అప్పుడే మూడు హంగరీ సైనిక డివిజనులు సైతం సమీకరింపబడినవట.

ఆస్ట్రియా సరిహద్దున పోరు

ఆస్ట్రియా సరిహద్దున 10 మైళ్ల దూరంలో యుగోస్లావియా దేశభక్తసైనికబృందములు జర్మనులతో పోరుతున్నవని మార్షల్ టిటో కార్యాలయం ప్రకటించింది.

బాస్నియా తూర్పుభాగంలో జర్మనులు అతితీవ్రంగానే దెబ్బతీస్తూవున్నారు.

నాజీవిముక్తప్రాంతంలో రెండుతావులలోకి బల్గేరియా ఆక్రమణసైన్యాలు ప్రవేశింప యత్నించినవి. బోస్నియాలో 500 జర్మనులు హతులైనారు.

కాక్సుబజారు ప్రాంతాన శత్రు విమానదాడి

చాలా జననష్టం

మిలిటరీనష్టం జరిగింది

న్యూఢిల్లీ, మార్చి 26:

కాక్సుబజారుప్రాంత విమానాశ్రయములపై మార్చి 25-వ తేదీవుదయం కొద్ది శత్రు విమానాలు దాడి జరిపినవి. ఆస్తికి ఏమీ నష్టంజరగలేదు.

సైనిక పౌర నష్టాలు మాత్రం జాస్తిగ వున్నవి.

హంగరీలో నాజీవిరోధులకు హెచ్చరిక

లండన్, మార్చి 25:—

నాజీ ప్రతికూలురను బుడాపెస్టురేడియోలో ఈవిధంగా హెచ్చరించిరి: "జర్మనుసేనలతో మైత్రి గలిగివుండండి. జర్మనుల ప్రయత్నములకు ప్రతికూలమైన వారందరినీ నిర్మూలంచేస్తాము. ప్రభుత్వశాఖలలోనుండి నాజీవిరోధులను ఏరిపారేస్తున్నాము"

హంగరీ సరిహద్దులలో శత్రు గొరిల్లాదళాలు

లండన్, మార్చి 25:—

కార్పేతియన్ కనుమలలో గొరిల్లాదళాలు బహిరంగంగా నెడలివచ్చి, జర్మను రహదారులలో గండ్లుకొడుతున్నవని జెక్ సరిహద్దునుండి వార్తవచ్చింది. జర్మనుసేనలు జెక్ సరిహద్దులలో తూర్పున, ఈశాన్యన కనుమలవద్దకు గబగబ నడిపించబడుతున్నవని వినికిడి. ఈ కనుమలకు 70 మైళ్ల ఆవల రష్యన్ సైన్యమున్నది. యూరప్‌లోని హిట్లరు కోటకు ఇదే దారి.

బ్రాటిస్లావాలో హిట్లర్ ఆకస్మాత్తుగా ప్రత్యక్షమైనాడు. నాజీ విరుద్ధదళములలో చేరగల జెక్ వాసులపట్టిక తయారవుతున్నది. వారందరినీ ముందుగనే 'నిరపాయకరంగా' చేయవలెనని జర్మనులు సంకల్పించిరి. జర్మను గూఢచారులు గ్రామసీమలలో వందలకొలది మంది రష్యన్ యుద్ధఖైదీల వలె మారువేషాలతో తిరుగుతున్నారు. జెక్ దేశభక్తుల అండన చేరగలవారందరినీ ముందుగనే కనిపెట్టి, జాగ్రత్తపడవలెనని జర్మను అధికారులు నిశ్చయించిరి.

ఇండియా సరిహద్దు యుద్ధస్థితి

జపానుకు విమానబలం లేనంతకాలం

ఆందోళన అనవసరం

న్యూఢిల్లీ, మార్చి 25:

అసోసియేటెడ్ ప్రెస్ యుద్ధవిలేఖరి మంకేకారుగారు సరిహద్దులయందు జరుగుచున్న యుద్ధముగూర్చి ఇట్లు వ్రాయుచున్నారు:-

అస్సాం బర్మా సరిహద్దులవద్ద మూడు ప్రదేశములందు జపానువారు ప్రారంభించిన తిరుగుబాటుగూర్చి అత్యల్పమగు వివరములు మాత్రమే తెలియవచ్చుచున్నవి. చిన్‌కొండల ప్రాంతాన అస్సాంకు దక్షిణంగవున్న ఇంఫాల్ టిడ్డింరోడు ప్రాంతాన ఆస్సాంకు ఆగ్నేయంగ ఇంఫాల్ టమ్బురోడు ప్రాంతాన ప్రారంభింపబడిన తిరుగుబాటులు శత్రువుకు అధికమగు లాభం కలుగజేయలేదనియు మిత్రసేనలు శత్రు పురోగమనాన్ని నిరోధించుచున్నవనియు ఈరంగాలనుండివచ్చిన వార్తలవల్ల విదితమగుచున్నది టిడ్డింకు ఉత్తరంగ 17 మైళ్లమూరాన పోరాటం జరుగుచున్నది. కడచిన 24 గంటలలో ముందుకు చొచ్చుకొనిపోవ శత్రుసేనలు ప్రయత్నించినవిగాని ఈ రెండు పర్యాయములు ముందుకువచ్చిన శత్రుసేనలు అత్యధికమగు నష్టంతో తరిమివేయబడినవి. ఈ ప్రాంతాన సైనిక ప్రాముఖ్యంగల ఒక శత్రుస్థావరం మిత్రసేనలకు లభించినది. ఆస్సాంకు దక్షిణంగ జరుగుచున్న యుద్ధంగూర్చి ఆందోళనకు అవకాశం కనుపడుటలేదు.

కాని చిండ్విన నదినిదాటి సోమ్రపర్వత ప్రాంతాలగూడ ఆస్సాం ఈశాన్యపుదిక్కున సరిహద్దులదాటిన శత్రుసేన విషయమై పూర్తి వివరములు తెలియుటలేదు. ఇచ్చట పరిస్థితులు ఏవిధముగ మారుచున్నవో ఊహించుటకు వీలులేనందున కొంత ఆందోళన జనించుచున్నది.

సరిహద్దులవద్ద జరుగుచున్న యుద్ధంగూర్చి ఒక సైనికాధికారి ఈ క్రింది అభిప్రాయాలను తెలిపిరి:—

ప్రస్తుతం పోరాటం జరుగుచున్న ప్రదేశం అడవులు కొండలతో నిండియున్నది. ఇట్టి ప్రదేశాలలో ఎదుటిపక్షపు సేనను పార్శ్వమున ఎదిరించుట అంత కష్టమైన కార్యంకాదు. కాని ఇట్టి యుద్ధతంత్రంవల్ల

2 వ పేజీ చూడుడు

జర్మనీపై 1000 బాంబర్లదాడి

బర్లిన్, కీల్‌పట్టణాలమీద బాంబులు

73 విమానాలు తప్పిపోయెను

లండను, మార్చి 25:

బర్లిన్, కీల్‌పట్టణాలపైనను, పశ్చిమ జర్మనీలోని లక్ష్యాల మీదను నిన్న రాత్రి మిత్రవిమానాలు జరిపిన దాడులలో వెయ్యి విమానాలు పాల్గొనెను. జర్మనీ ముఖ్య పట్టణం పారిశ్రామిక ప్రాంతాలమీద 250 టన్నులకు పైగా పెద్ద ప్రేలుడుబాంబులు విచ్చుబాంబులను మిత్రవిమానాలు పడవేసెను. ఈ బాంబులు లక్ష్యాలకు సూటిగా తగిలినవనియు, పెద్ద మంటలు చెలరేగెననియు మొదటి వార్తలు దెలుపుచున్నవి ఇతరవిమానాలు కీలులేపుకు, పశ్చిమ జర్మనీ యందలి లక్ష్యాలను బాంబుచేసెను. 73 విమానాలు తప్పిపోయినవి. రాయిటరు

కెనడా-చైనాసంధి

ఒట్టావా, మార్చి 24:—

కెనడా, చైనాలకు పరస్పర సహాయ సంధి జరిగిందని నేడు కెనడా ప్రధాని ప్రకటించెను.

అట్లాంటికు ప్రణాళిక

ఇండియాకు వెంటనే వర్తింపజేయాలి

లండన్, మార్చి 24:

ఇండియా బర్మా సరిహద్దు పరిస్థితి అనుకూలంగా నున్నట్లు యింతవరకు వార్తలను నమ్ముచుండిన బ్రిటిషుప్రజలకు జపాను సేనలు మణిపూరుసరద్ద సరిహద్దుదాటినవనే వార్త దిగ్భ్రమ కలిగించినది. ఇరుగుపొరుగు భారతదేశానికి వర్తింపజేయాలని నేను కోరుకున్నాను.

ఈ ప్రణాళిక విషయమై డెయిలీ హెరాల్డుపత్రిక నేడు సంపాదకీయంలో చర్చిస్తూ అట్లాంటికు ప్రణాళిక సిద్ధాంతముల విస్తరింపజేసి మిత్ర విధానమును సవిమర్శగా విదిత మొనర్చవలసిన అవసరము చర్చిలు ప్రధాని గుర్తించకపోలేదనివ్రాసెను చర్చిలుగాని హుల్‌గాని అట్లాంటికు సూత్రాలను సరిగా విమర్శించి సంశయాలను తృప్తిపరచుకున్నారని న్యూయార్కు టైమ్సు వ్రాసెను.

జపాను సేనలు ఇండియా సరిహద్దు దాటినవని ఇంఫాల్‌కు 30 మైళ్ల దూరమున అటకాయింపబడినవని డెయిలీ టెలిగ్రాఫు మున్నగు బ్రిటిషుపత్రికలు ఇండియా దండయాత్ర వార్తలను అంత్యంత ప్రాముఖ్యంగా ప్రకటించెను. ఈ దండయాత్రి సాగిస్తున్న శత్రుదళాలు బలమైనవనియే అధికారవర్గాల అభిప్రాయంగా నున్నది. రాజకీయమగు ప్రయోజనాలు ఉద్దేశించి జపానువారు యింత ఉధృతంగా బయల్దేరారు. అంతేగాని పెద్ద దండయాత్ర సంకల్పం కానట్లు ఉంది అని అమెరికను రేడియో చెప్పెను.

అమెరికా ధనస్వామికి స్టాలినుఆహ్వానం

న్యూయార్కు, మార్చి 21:

అమెరికా వ్యాపారమండలి అధ్యక్షుడగు ఎరిక్ జాన్‌స్టన్‌గారిని సోవియట్ రష్యాకు రావలసిందని స్టాలిన్ ఆహ్వానించెనని 'న్యూయార్కు టైమ్సు'లో ప్రకటించారు.

జాన్‌స్టన్‌గారు స్టాలిన్ ఆహ్వానాన్ని స్వీకరించారు.

ఏప్రిలుమాసంమధ్యలో జాన్‌స్టన్‌గారురష్యాకువెళ్లి జూన్ నెలలో తిరిగివస్తారని తాత్కాలిక నిర్ణయం.

జాన్‌స్టన్‌గారు స్వేచ్ఛా వ్యాపారవాది. అమెరికా వ్యాపారదృక్పథంతో సోవియట్ ఆర్థికవిధానాన్ని వీరు పరిశీలిస్తారని 'టైమ్సు' విలేఖరి సందేశం.



ప్రదేశములందు జపానువారు ప్రారంభించిన తిరుగుబాటుంగూర్చి అత్యల్పమగు వివరములు మాత్రమే తెలియవచ్చుచున్నవి చిన్‌కొండల ప్రాంతాన ఆస్సాంకు దక్షిణంగవున్న ఇంఫాల్‌టిడ్డింరోడు ప్రాంతాన ఆస్సాంకు ఆగ్నేయంగ ఇంఫాల్ టమ్బురోడు ప్రాంతాన ప్రారంభింపబడిన తిరుగుబాటులు శత్రువుకు అధికమగు లాభం కలుగజేయలేదనియు మిత్రసేనలు శత్రు పురోగమనాన్ని నిరోధించుచున్నవనియు ఈరంగాలనుండివచ్చిన వార్తలవల్ల విదితమగుచున్నది టిడ్డింకు ఉత్తరంగ 17 మైళ్లమూరాన పోరాటం జరుగుచున్నది. కడచిన 24 గంటలలో ముందుకు చొచ్చుకొనిపోవ శత్రుసేనలు ప్రయత్నించినవిగాని ఈ రెండు పర్యాయములు ముందుకువచ్చిన శత్రుసేనలు అత్యధికమగు నష్టంతో తరిమివేయబడినవి. ఈ ప్రాంతాన సైనిక ప్రాముఖ్యంగల ఒక శత్రుస్థావరం మిత్రసేనలకు లభించినది. ఆస్సాంకు దక్షిణంగ జరుగుచున్న యుద్ధంగూర్చి ఆందోళనకు అవకాశం కనుపడుటలేదు.

కాని చిండ్విన నదినిదాటి సోమ్రపర్వత ప్రాంతాలగూడ ఆస్సాం ఈశాన్యపుదిక్కున సరిహద్దులదాటిన శత్రుసేన విషయమై పూర్తి వివరములు తెలియుటలేదు. ఇచ్చట పరిస్థితులు ఏవిధముగ మారుచున్నవో ఊహించుటకు వీలులేనందున కొంత ఆందోళన జనించుచున్నది.

కాంగ్రెసువారికి అఖండ విజయము

సూరత్, మార్చి 21:—

సూరత్ జిల్లాబోర్డు నందలి మహమ్మదీయేతర స్థానములు నన్నిటిని, అనగా 18 స్థానములను కాంగ్రెసువారు పోటీలేకుండ గెలిచిరి. రెండు మహమ్మదీయ స్థానములకు ముస్లిములీగు అభ్యర్థు లెన్నుకొనబడిరి.

అ. ప్రె

ఇండియా గవర్నమెంటు

3% 1957 విక్టరీ ఋణము

ఈ ఋణ మొత్తమునకు మితములేదు.

1944 నం॥ ఏప్రిల్ 1 వ తేదినుండి, తిరిగి తెలియపరచువరకు పందాలు రొక్కపూర్వముగా తీసికొనబడును.

జారీ చేయబడు వెల రు. 100/- లు. 1944 మార్చి 1 వ తేదీనుండి వడ్డీలెక్క కట్టబడును. కనుక 1944 సం॥ము ఏప్రిల్ 1 వ తేదీనుండి 8 వ తేదీవరకు నూటికి రు. 0-2-8 పంతున యున్నూ దరిమిలా ఒక్కొక వారమునకు 8 పైసలు వంతున హెచ్చింపుడోయున్నూ పత్రములు కొన్నతేదికి మొత్తము వడ్డీలోనుండి మినహాయింపబడును.

దరిఖాస్తులు, బొంబాయి, కలకత్తా, కాన్పూరు, ఢిల్లీ, మద్రాసులలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా ఆఫీసులలోను, యితర స్థలములలోని యింపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచీలలోను, గవర్నమెంటు ట్రెజరీ లన్నిటిలోను తీసికొనబడును.

పూర్తివివరములకు దరిఖాస్తు ఫారములకు పైన తెలిపిన యే ఆఫీసులకైనను, బ్రాంచీలకైనను, ట్రెజరీలకైనను వ్రాసికొనవచ్చును.

మెషినరీ

ఆయిలు యింజనులు 110 D. C. మైనమోలు కొనబడును, అమ్మబడును. యస్. యల్. రావు. 188 గోవిందప్ప నాయకువీధి, మద్రాసు.

ప్రకటన

ది యిండియన్ గ్లోబ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

(హెడ్డాఫీసు: బొంబాయి.)

బ్రాంచిఆఫీసు. 310/11 లింగిశెట్టివీధి, మద్రాసు.

దినవర్తమానపత్రికలలో మా కంపెనీ తరఫున జీవితము, అగ్ని, నౌక, ప్రమాదముల బీమాశాఖలయందు ముఖ్యప్రాతినిధ్యముంకు పనుకుబడిగల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అనంతపురం, బళ్లారి, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, కెల్లూరు, కోయంబత్తూరు, శేలం, కడలూరు, విశాఖపట్టణము, తంజావూరు, తిరుచినాపల్లి, తెల్లిచేరి, కన్ననూరు, ట్యూటికోరన్, పైనూరు, తిరువాన్కూరు సంస్థానములు.

బాగా పలుకుబడిగల వారికి ధారాళమైన కమీషను యివ్వబడును.

నోటు.— మా హెడ్డాఫీసు సూపరింటెండెంటు, విజయసింహగారు, ఏప్రిల్ మొదటి వారములో దిగువసంతరం చేసినవారితో కలిసి, పైన్థలములందు పర్యటనమొనర్తురు. వారిని స్వయముగా సందర్శించుటకు యేర్పాటు చేసికో వచ్చును. వెంటనే వ్రాసికొనుడు.

త్రికంబాన్ శివ్‌జీ, బ్రాంచి సెక్రటరీ.

మధుర పాండియన్ ఇన్‌స్యూరెన్సు

(అన్నివిధముల అగ్నిప్రమాదనష్టరక్షణమునకు మాత్రము) కంపెనీకి గాను వుత్సాహముతో పనిచేయు అనుభవము పలుకుబడిగల సబ్-యేజంట్లు కావలెను. ఈ దిగువ ప్రథమ యేజంట్లకు వ్రాయుడు,

K.M S. లక్ష్మణయ్యర్ & సన్సు,
శివాలయ వీధి. బెజవాడ
మెయిన్‌రోడ్డు, కాకినాడ
మంచుకొండవారి వీధి, విజయనగరం

ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి ఇవి హాని చేయవు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుషోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.

8 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- ఇలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:- అజీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:- సమస్త మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

పై మందులు అందరికిని విరివిగా నష్టయిచేయబడును. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

శ్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:- సమస్తశిరోవ్యాధులకు 4 బా॥ రు. 1

మాదీఫలరసాయనం:- సమస్త పైత్యవ్యాధులకు 4 బా॥ రు. 1

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిఅండ్ సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దినవర తెలిపిన వడ్డీరేటులకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు		2%
4 ,, ,,		2¼%
5 & 6 ,, ,,		2½%
అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.		

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి

భారతైక్యతకు విక్రమాదిత్యుడే చక్కని తారాణం

మద్రాసులో విక్రమాదిత్య ద్విసహస్రాబ్ద్యుత్సవ ప్రసంగములు

మద్రాసు, మార్చి 26.

"మన విజ్ఞానమును, సంస్కృతిని, చరిత్ర క్రమమున తీర్చిదిద్దుకొన గలిగినట్లయితే, విక్రమాదిత్యవర్ధంతి సార్థకమగును." అని శ్రీ శొంఠి రామమూర్తి పంతులు గారు ప్రసంగించారు. నాదు నోళిలేకుండలో జరిగిన విక్రమాదిత్య ద్విసహస్రాబ్ద్యుత్సవములకధ్యక్షత వహించుచూ చెప్పిరి.

ఈ వుత్సవాల మూలంగానైనా మనలో వీరపూజ వర్ధమాన మవవలెననుచూ, విక్రమాదిత్యునివంటి ఏకచ్ఛత్రాధిపతులు, మహాచక్రవర్తులు పేక్కురు భారతదేశమున నుండగా భారతదేశము అఖండముగాదని చరిత్రకు విపరీతార్థములు ప్రతిపాదించు వారి వాచా కౌటిల్యతను ఆహ్వానసంఘాధ్యక్షులగు గోవిందరాజాచారిగారు ఖండించిరి.

డా॥ జయకర్ ప్రభృతులు సభకు సుభాషిస్సుల నంపిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ విజయరాఘవ గోవిందరాజాచారిగారు తమ స్వాగతోపన్యాసంలో ఈ విధంగా వచించారు. ఈ మధ్యన మనలో వీరపూజ మరీ మృగ్యమైపోవటం మన దౌర్భాగ్యం. ఇప్పుడిప్పుడు మనం ఈ విధంగానైన మేలుకోవటం కొంత సుగుణం. మనకు వాయవ్య సరిహద్దునుండి అనేక దండయాత్రలు వచ్చినవి. ఆ కాలమున విక్రమాదిత్యుడు దండయాత్ర తరంగముల నెదుర్కొని తన పరాక్రమము చే హిందూమతమును పునరుద్ధరించెను. అట్టి దండయాత్ర వచ్చిన ఆర్యులు, శకులు, హూణులు ఇచ్చట స్థిరపడిపోయి భారతజాతిలో లీనమైపోయిరి. మనలో ప్రాంతీయ భేదము లుండవచ్చును కాని ద్రవిడులు గాని ఆర్యులు గాని స్థితియన్నముగాని, మంగోలియన్లముగాని-వీరందరూ ఒక్కజాతిగా అయ్యతీరిపోయిరి. ఇప్పుడు వీటిని పృథక్కరణముచేయుట వృథాశ్రమయే.

అఖండము-అసంశయం

భారతజాతి, రాజకీయముగను, చారిత్రకముగ ఏకచ్ఛత్రాధిపత్యముక్రింద పలుమార్లు చిలసిల్లెనన్నటకు విక్రమార్క పరిపాలన మొక చక్కని తారాణము. చంద్రగుప్తుడు, అశోకుడు, విక్రమాదిత్యుడు, సముద్రగుప్తుడు, అక్బర్, శివాజీ, మొదలగు భారతచక్రవర్తుల కాలమున భారతఖండమున అఖండ పరిపాలన సాగినదన్న సంగతి తెలియనివా రుండరు. బ్రిటిషువారుసైతము భారతదేశము ఏకఖండమేనని ఒడంబడుచున్నారు. అట్టియెడ స్వార్థమునకై భారతచరిత్రకే విపరీతార్థములు ప్రతిపాదించి, భారతైక్యతనవహేళనము జేయుట విపరీతము. ప్రజలీవాచా కౌటిల్యముచే వంచింపబడువారు గారని హెచ్చరించుచున్నాను.

శ్రీ రామమూర్తిగారి ప్రసంగం

శ్రీ శొంఠి రామమూర్తి పంతులుగారు తమ అధ్యక్షప్రసంగంలో ఇలా చెప్పారు.

విక్రమార్క శకానికి ఒక ఏడు వస్తున్నా కొద్దీ విక్రమాదిత్యుడెవరో, అతనిగారాధించు కలలో కల్లలో చరిత్రకారులు నిర్ణయింపలేక పోవటం శోచనీయం. క్రీ॥పూ 57 సం॥ విక్రమార్క శకమనేది ఒకటి ప్రారంభమైనదని చరిత్రకారులు అంగీకరించినదే. ఆశకారంభకు డెవరనిమాత్రం ఇదమిత్థమని నిర్ణయించలేకున్నారు. విక్రమశకాన్నిగూర్చిన శిలాశాసనం క్రీ॥ పూ॥ 842 లో ఒకటి లభ్యమైంది. క్రీ॥ పూ 57 సం॥ లో విక్రమశకం ఆరంభంకాలేదనీ మాళవదేశమును పాలించిన యశోధర్మునకు క్రీ॥ పూ॥ 543 లో హూణులనోడించి శకారంభంచేసి 600 ఏండ పూర్వం ఆరంభమైనట్లు ఇనక్రోతోడనీ 50 ఏండ్ల క్రితం మార్సముల్లరు దత్తుగారలు ఒక సిద్ధాంతాన్ని లేవదీశారు. అప్పటికి క్రీ॥ పూ॥ 540 పూర్వశాసనాలేమీ కొరకక్కపోవటంవల్ల అదే శిరోధార్యమైంది. తరువాత క్రీ॥ శ॥ 485, 472 సం॥ లనాటి శిలాశాసనాలు క్రీ॥ పూ॥ 57 సం॥ న మార్వశకమునుగూర్చి చెప్పుచున్నవి. క్రీ॥ పూ॥ మూడవ శతాబ్దమున దొరికిన మరికొన్ని శిలాశాసనములు అదేకాలమున కృతశకముండినట్లు తెలుపుచున్నవి. క్రీ॥ శ॥ 375 నుండి 413 వరకు పాలించిన రెండవ చంద్రగుప్తుని విక్రమమిదివరకే ప్రస్తావించి యుంటిమి. ఉజ్జయినిని పాలించిన క్షహరాతవంశంవారి శిలాశాసనములు తొలుత శాలివాహన శకమున వచ్చినవనీ, తరువాత విక్రమశకమునకు సంబంధించినవనీ తేలినవి. ఇది నిజమైనచో క్రీ॥ పూ॥ 10 సం॥ రఘు శిలాశాసనము విక్రమశకాన్నిగూర్చి తెలిపే పూర్వశాసన మనవచ్చు.

ఏతావతా మాతృదేశమున క్రీ॥ పూ॥ 57 సం॥న ఒక శకమారంభమై, మాళ్వ, కృత, విక్రమ శకములను వివిధనామముల బరగెనని, విదితమగుచున్నది. ఉజ్జయినిని రాజధానిగా చేసుకొని పాలించిన విక్రమాదిత్యుడే ఈ శకారంభకుడైనదీ లేనిదీ చరిత్రశోధకులు నిర్ణయింపవలసియున్నది.

క్రీస్తుశక ప్రాంతముల భారత దేశమున చంద్రగుప్త శకము (322 క్రీ॥ పూ॥) సప్తశకము (319 క్రీ॥ పూ॥) శాలివాహన శకము (78 క్రీ॥ పూ॥) మను బహుశకములు ఆరంభమైనవి. శాలివాహన శకారంభకుడు కనిష్కుడని కొంతకాలము తలంచిరి. గాని దానిని గౌతమీ పుత్రశాలివాహనుడు (ఆంధ్రరాజు) ఆరంభించెనని ఇప్పుడు నమ్మబడుచున్నది. కనిష్కశకము (క్రీ॥ శ॥ 120 సం॥న కనిష్కశకమారంభమయ్యెను చివరకు ఉత్తరహిందూస్థానమున విక్రమార్కశకము దక్షిణ హిందూదేశమున శాలివాహన శకము అమలునందున్నది. దేశమును వింధ్యపర్వతములు ఉత్తరదక్షిణములుగ విభజించినట్లు కాల గణనమునగూడా వ్యత్యాసమును చూపుచున్నవి.

వర్ధంతి సార్థకము

ప్రత్యక్షకాల ప్రమాణ నిర్ణయమున ప్రాచీన జాతియగు భారతజాతి జనుకబడుట ఆశ్చర్యము. అదినుండియు ఆధ్యాత్మికతను నశన్న ఆధ్యాత్మిక చింతయే మనకుకాచు. పాశ్చాత్యుల సంబంధము వలన ఆధ్యాత్మికము, ఆధ్యాత్మికము రెండును అనగత్యములని, భౌతపరిణామములు, కాల పరిణామమున కనుగుణముగ నిర్ణయించుకొనవలెనని గ్రహించితిమి. పరంపరానుగతమైన మన విజ్ఞానమును సంస్కృతిని చారిత్రక్రమమున తీర్చిదిద్దుకొనగలిగినచో విక్రమవర్ధంతిసార్థకమే యగును. అరిజన ఏకరుడ్డ ఆహార పరాక్రమశీలుడు, పర్వతశిఖరాధిపుడు ప్రజానురంజకపాలకుడును, విలోకితరతరముగా భారతీయులను కీర్తింపబడుచు మావచ్చిన విక్రమసార్వభౌముని ద్విసహస్రాబ్ద్యుత్సవము జరుపుట ఎంతయు సవ్యముగ నున్నది.

గ్రీనిచ్చా, ఉజ్జయినా?

బ్రహ్మశ్రీ గుమ్మడిదల సుబ్బారావుగారిల్లా చెప్పారు:—ప్రపంచ పటాన్ని పునర్నిర్మాణం చేయ్యాలనని ఆంధ్రరత్న గోపాల కృష్ణుని ఆకాంక్షల్లో ఒకటి. ఇప్పటి మన పుస్తకాల్లో, కాలపటాలలో ఈ పుస్తకాలు, గ్లోబులలో గ్రీనిచ్చి మధ్యరేఖ ప్రధానంగా వ్యవహరిస్తున్నారు. కాని ఇంగ్లండు రాజధాని గ్రీనిచ్చి మధ్యప్రదేశం రెండు కూడు సంగతేంటి? మనదేశం లో రెండు మధ్యరేఖలకు పైగా ఉజ్జయిని భూమికి కేంద్రంగా పరిగణింపబడుతోంది. "స్వామ్యవాంతః, కురుక్షేత్ర రేఖా మధ్యమానసః" అని మనసూత్రం. పాశ్చాత్యులు కూడా టాలెమి వుజ్జయిని ప్రాధాన్యమును గుర్తించారు. ఇప్పటికీ మన పంచాంగాల్లో అంగా ఉజ్జయిని కేంద్రంగానే వాడుకుంటున్నారు. ఒక మన బానిస బళ్లల్లోనే గ్రీనిచ్చి పటాలు ప్రేళ్లాడుతున్నయి. ఈ గ్రీనిచ్చిని కేంద్రంగా పెట్టడంలో బ్రిటిషు వారి ఉద్దేశ్యం ప్రపంచాన్నంతా తమ బానిసగా ఏలుకోవడానే. గ్రీనిచ్చి సంప్రదాయం మనకు విజాతీయం. విరుద్ధం. ఆత్మగౌరవానికి భంగం. దేశశ్రేయానికి నష్టదాయకం. విదేశీబట్టలు ఎల్లాయితే బహిష్కరించామో గ్రీనిచ్చి పటాలనూడా మనవారు బహిష్కరించాలి. వాటిపైనే ఉజ్జయినీ పటాన్ని వేలుయించాలి. యుద్ధానంతర పునర్నిర్మాణం పరిశ్రమలు భూమాలలోనే గాక దేశకాలపాత్ర లన్నింటిలో సర్వస్పష్టమైన మార్పులు రావాలి.

నవరత్నములు

డా॥ ఎస్. కృష్ణస్వామయ్యంగారు ఇల్లా చెప్పారు: విక్రమాదిత్యుడు రెండువేలేండ్ల క్రితము ఉజ్జయినిని రాజధానిగ గుర్తుకొని పాలించెను. వారిని పద్నాలుగు యందును సుదాఢ్యుని బృహత్కథలందును అతని ప్రశస్తి గానవచ్చును. వర్ధమానుడు కాలముచేసిన 468 సం॥లకు మార్వశకమారంభి మాలవునని సప్తశాసనములు తెలుపుచున్నవి. విక్రమార్కుని ఆస్థానమున నవరత్నము లుండెడివారని ప్రసిద్ధి. అందుప్రసిద్ధులను కాళిదాసుగాని, వరాహమిహిరుడుగాని అప్పటివారని చెప్పుటకు బలమైన ఆధారము లేవియు కన్పించవు. విక్రమాదిత్యుని కాల మిదమిద్దరని నిర్ణయించలేకున్నను, అతని పాలన వైభవమైనదని చెప్పవచ్చును. ఈ ప్రయోగ ఫలితములైన మన పరిశోధకులు పునః ఈనాటినినుండి పరిశీలనలు సాగింపవలెను.

శ్రీ గంజీపకామతగారు భారతదేశానికి ఈ నాడు విక్రమ సమాధి వారుడు అవతరించినారు.

యుగోస్లావియా రాజు భావి కార్యక్రమం

లండను, మార్చి 25.

యుగోస్లావియా రాజు పీటర్ స్వదేశం తిరిగి వెళ్లే లేనిది నిర్ణయించుకోలేదు. మార్షల్ టిటోతో సంప్రదింపులకు ఆయన సిద్ధంగానే వున్నాడు కాని సంప్రదింపులు బ్రిటిష్ ప్రభుత్వం ద్వారా జరుగవలెను

యిరోలోని యుగోస్లావియా ప్రభుత్వ నాయకుడు 'పీటర్ రాజు' వున్నాడన్న మాట నిజం కాదని నేడు రాజు ప్రకటించాడు. వంట వున్న పీటర్ రాజు అత్తగారుకూడా ఆ మాటే చెప్పింది. ఇటీవల లండన్‌లో తమ వివాహితుడు కౌమారి ద్వారా తన రాజరికపు హోదా మరింత బలపడుతుందని పీటర్ అభిప్రాయం.

సతీసమేతుడుగా యుగోస్లావియా వెళ్లవలసినతనుకు కూడా పలు కుటుంబాలు పడుతున్నట్లు పీటర్ 'డెయిలీ ఎక్స్‌ప్రెస్' విలేఖరికి తెలియజేసెను. స్వదేశంలో ఏమి జరుగుతున్నదీ స్పష్టంగా తెలుసుకోవలెనని తను ఆదుర్దా పడుతున్నట్లు ఆయన ప్రకటించెను.

"నేనే నాయజమానిని. యుగోస్లావియా వెళ్లాలని నా అభిలాష. కాని ఏ సంగతీ ఇంకా నేను నిర్ణయించుకోలేదు" అని పీటర్ ప్రకటించెనని రాయిటర్ ప్రత్యేక విలేఖరి సందేశం.



శ్రీ శొంఠి రామమూర్తిగారు

ఆ॥ స్టేషన్ మాస్టరుకి 4½ నెలల శిక్ష

శ్రీకాకుళం, మార్చి 24:

గత ఏప్రిల్ 10 వ తేదీన దూశిరైల్వే స్టేషనుదరిని గూడ్సు బండి ప్యాసింజరు బండిన్ని ఢీకొన్న కారణమున అపుడు ఒక ప్రయాణికుడు మరణించుటయు, 29 మంది ప్యాసింజర్లకు గాయములు తగులుటయు, సంభవించినది. ఆ నేరముక్రిందను దూశి రైల్వేస్టేషన్ అసిస్టెంటు స్టేషన్‌మాస్టరు శ్రీ యం. కుమారరావుగారిమీదను యింజన్ డ్రైవరు శ్రీ డి. ఎ. రావుగారిమీదను కేసు చేయబడెను.

శ్రీకాకుళం డివిజనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ డి. బసవరాజు పంతులుగారు వైకుంఠం విచారించి 22 వ తేదీ తీర్పు యిట్లు చెప్పిరి.

రెండవ ముద్దాయి దూశి రైల్వేస్టేషన్ అసిస్టెంటు స్టేషన్‌మాస్టరుగారికి ఇండియన్ రైల్వే యాక్టు సెక్షన్ 101 క్రిందను 4 మాసములు సాధారణశిక్షయు, ఇండియన్ పినల్ కోడ్ 304 సెక్షన్ క్రిందను మరి 1 మాసములు శిక్షయును విధించిరి. వెంటనే 2 శిక్షలున్నూ ఒక్కసారిగనే అనుభవించుటకు ఉత్తర్వు చేయబడినది.

మొదటి ముద్దాయియగు ఇంజన్ డ్రైవరు శ్రీ డి. ఎ. రావుగారిని వదలివేసిరి.

గుంటూరు పురపాలకసంఘము

గుంటూరు, మార్చి 24:—

గుంటూరు పురపాలకసంఘపు అత్యావశ్యక సమావేశము 21వ తేదీ శ్రీయుత పొట్టూరి వెంకటప్పయ్యపంతులు, (మిలిటరీ ఫార్మర్స్) గారి అధ్యక్షతక్రింద జరుపబడెను. శ్రీయుత నిత్యానందంపల్లి తాత్కాలిక కమిషనరు సభకు హాజరైరి.

శ్రీ రా॥బు॥ తెల్లాపల జాలయ్యగారు లేనందున, ప్రభుత్వమువారు యివ్వవలసిన 45 లక్షల 20 వేల రూపాయల విరాళము తేడిపోయినకారణాలకు ఇంతవరకు రానందున ఈవిషయమునకు సంబంధించిన తీర్మానము వాయిదా వేయబడెను.

మద్రాసు ఆరోగ్యశాఖ డైరెక్టరుగారి సూచనపైన మద్రాసుప్రభుత్వము యిచ్చిన సలహాప్రకారము గుంటూరుపట్టణ ఆరోగ్యము దానుచేయుటకై 75 పారిశుద్ధ్యమును ఎక్కువగా నియమించుటకు తీర్మానించారు

మలేరియా వ్యాధి నిర్మూలనముకొరకు 28 గ్యాంగుకూలీ లవసరమనియు, వారిని మరొకసంవత్సరము పనిలో నుంచవలెనని తీర్మానించారు.

మద్రాసుప్రభుత్వమువారు దయతో నీటి సరఫరా స్కీముకై యిచ్చిన ఒక లక్షరూపాయలు అంగీకరించుచు, యిక మిగత రూ 421,000/- డ్రైయి స్కీము నున్న మొత్తమును వినియోగించుటకూడా తీర్మానించారు.

గుంటూరు పురపాలకసంఘపు అడిషనల్ రివార్టు (లెక్కలు తనిఖీ నివేదిక)మీద పురపాలక ఉపసంఘపుసూచనలు ఆమోదించారు.

గుంటూరులో యికమీద అనులులో పెట్టబోవు రియ్యపురపనింగ్‌కై ఇంజనంబర్లు వేయబడి మిగత ఖర్చులకు రూ 1000/- మంజూరుచేయవలెనని కలెక్టరుగారు తీర్చుమీద ఈ సభ వారు మంజూరుచేసారు.

కాసినోలో సంకుల సమరం

జర్మను రక్షణలను మిత్రసేనలు భేదింపలేకయున్నవి

లండను, మార్చి 25 —

కాసినోలో యుద్ధస్థితి ఏమాత్రం మారలేదని అధికారవర్గాల అభిప్రాయమైయున్నది. 10 రోజులుగా ఘోరయుద్ధం జరిగినను ఎల్లరు ఆశించినట్లు మిత్రసేనలు నాజీ రక్షణ శ్రేణిని యింకనూ భేదించలేక యున్నవని రాయిటరు విలేఖరి దలిపెను. ఈ స్థితి కొంత ఆశ్చర్యకరముగా నున్నది. పంచుసేన ఉత్తరముగా లిరికోయా ముఖముగా తోసుకొనిపోకుండా ఒకేచోట నిలిచిపోయి యున్నది. ఇక్కడ పోరు తీవ్రంగా సాగుచున్నది. జర్మనుపైనికులు అధికసంఖ్యాకులు చాటుమాటుగా వచ్చి తమ స్థావరములను యిపుడు బలపరుచుకొని యున్నారు జర్మనులు ప్రాణానికి తెగించి పోరాడుచున్నారు.

కాసినోకు పోయే బ్రిటిషు పట్టణములను జర్మనువిమానాలు యిటీవల కొన్నివారాలుగ తరుచుగా బాంబుచేసెను.

ఇతర రంగాలలో మిత్రపక్షాదళాలు చురుకుగా వ్యవహరిస్తున్నవి.

ఐరిష్ ఖైదీల నిరశనవ్రత సమాప్తం

బెల్‌ఫాస్టు, మార్చి 23:

బెల్‌ఫాస్టు చెరసాలలో ఐరిష్ రిపబ్లికన్ ఆర్మీకి చెందిన 22 మంది ప్రారంభించిన నిరశనవ్రతము నేడు సమాప్తమయ్యెను. న్యాయవిరుద్ధముగా ఆయుధములు ధరించుచుండినందులకు వీరు శిక్ష ననుభవించుచుండిరి. తమ్ము రాజకీయ ఖైదీలుగా పరిగణింపనందులకు అసమ్మతి తెలుపుటకుగాను వారు అన్నము మానివేసిరి. రాజకీయ ఖైదీలనుగా పరిగణించినయెడల వారు సాధారణ ఖైదీలు ధరించు దుస్తులను ధరింపనవసరములేదు. రాయిటర్

రష్యాయుద్ధం

1 వ పేజీ తరువాయి

గారి సేనలు సమీపిస్తున్నవి. మరొకవైపున హంగేరి జెకోస్లోవేకియా సరిహద్దులకు ముఖద్వార మనదగు సెర్నౌటి నగరము వైపునకు మార్షలు జుకోవుగారి సేనలు త్వరితగతిని ముందుకు నడచుచున్నవి. ఈ పరిస్థితులలో రుమేనియా సరిహద్దుల యందున్న ప్రుసేదిబద్ధ రష్యాసేనలను జెనరలు మాన్‌స్టీనుగారు ప్రతిఘటింపగలుగుట అసాధ్యమను కార్యమని తోచుచున్నది. ఇంకను కొంతదూరం వెనుకకుపోయి నూతన సంరక్షణ శ్రేణిని ఏర్పరచుకొని జెనరలు మాన్‌స్టీనుగారు ప్రతిఘటన కార్యమునకు పూనుకోవచ్చును. కార్పెతియను కనుమలకట్ట నీరటునది ఒడ్డున రష్యా సేనలకు అగ్రతనుల నాజీలకు కొంతసౌకర్యమున్న రష్యాసేనలు చక్కని నిర్మాణంతో దూసినియా నూనెనులవైపునకు పోవుచున్నవి. మాన్‌స్టీను గారు ఎక్కువ తక్కువ శక్తులతో యందున్న సేనలతో క్రమంగ జెనుకకు వెళ్లవలుచున్నాడు. ఈపరిస్థితులలో తన స్వాధీనమునందున్న సేనలతో జెనరలు మాన్‌స్టీనుగారు రుమేనియా నూనెనులను సంరక్షింపనశక్తుడని స్పష్టమగుచున్నవి. రుమేనియా నూనెనులను బాల్కనురాజ్యాలలో తమ ఆధిక్యతను జర్మనులను నిలుపవెట్టుకొనతలచినచో ఇతరప్రాంతములనుండి కొత్త సేనలను జెనరలు మాన్‌స్టీనుకు సమకూర్చవలసి యుండును.

యుద్ధవివరాలు

మార్షలు జుకోవు సేనలు సీట్లకు నకికి ఉత్తరంగా 60 మైళ్ల దూరంలో ఉన్న ప్రాస్కురావు రైల్వే జంక్షనును స్వాధీనపరచుకొనినది. బడెస్సాలోవు, మేజరోవు కజాసీ రైమార్గములు ప్రాస్కురావులో కలియుచున్నవి. ఈ ప్రాంతంలో టారను పోలుసందును ప్రాస్కురావుసందును జర్మనులు తమ బలములను కేంద్రీకరించుకొనినవి పోరాటం సాగించినవి. మంగళవారములు యుద్ధం జరిగిన పిమ్మట ఆనగరం రష్యనుల వశమైనది. టారనుపోలు నగరం ఇంకను జర్మనుల వశమునందే యున్నది. లోవు, టిర్నోపోల్ ట్రంకు రైలుమార్గమున ప్రాస్కురావుకు ఆగ్నేయంగా 23 మైళ్ల దూరంలో వున్న డెరాజునియా రైల్వే జంక్షనుకూడ రష్యనులవశమైనది. మార్షలు కొనేవుగారి సేనలు ఒడెస్సా జస్సీరైలుమార్గమున నున్న పోర్టు రైల్వేజంక్షను పరిసరములయందు యుద్ధముచేయుచున్నవి.

బగ్‌నది దినువభాగమున మార్షలు జుకోవు సేనలు పోజనెసెన్సుకు అను రైలురోడ్డు కూడలినగరాన్ని స్వాధీన పరచుకొనినవి. దీనిఫలితంగ బగ్‌నది తూర్పు ఒడ్డుమీది జర్మనులు నిష్క్రమణ తప్పనిసరి అగునని చెప్పవచ్చును.

మిగిలివుకు పశ్చిమంగ యుద్ధం చేయుచున్న రష్యాసేనలు ఎడినిట ప్రాటుసేనివనశాలను మరి పెక్కు జనావాసములను స్వాధీనపరచుకొనినట్లు ప్రకటింపబడినది.

నికోలేవుప్రాంతాన రష్యాసేనలు నికోలేవుకు 1½ మైలు అగ్నేయంగ వున్న ఒక ప్రధానమగు రైల్వేజంక్షనును పట్టుకొనిరి.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

జపానుపనయములు నిర్ణయముకావు. శత్రుసేనలు పర్వతప్రదేశములను దాటి ప్రదేశములకువచ్చి మన సేనలతో కలసి పోరాడిన పిమ్మటనే జపానుపజయములు నిర్ణయమగును. సముద్రతీరమున మిత్రసేనలకు జపానుసేనలకు పోరాటం జరిగినచో జపానుకు జయముకలుగుట కేవలం అసంభవము. ఎందుకనగా మన సేనలకు విమానబలం, విమానాలద్వారా సప్లయిలు పొందుటకు సౌకర్యాలు యున్నవి. ఈ రంగంలో ఈ రెండు సౌకర్యాలు జపానుకున్నట్లు మాదనలు కనుపడుటలేదు. బర్మాయుద్ధంలో ఎన్నో పర్యాయములు జపానువారు హఠాత్తుగ ఈవిధంగ తిగుచుదాడులు సలిపిరిగాని ప్రతి పర్యాయం వీరికి తగుశాస్తి జరిగినది.

ఏప్రదేశంలో యుద్ధం జరుగవలసిన నిర్ణయించు సౌకర్యం మనకున్నది. ఆదృష్టితో చూచిన ఇంఫాల్ సమప్రాంతం. ఉభయ సేనలకు యుద్ధంజరుగుటకు అనుకూలమగు ప్రదేశం. బర్మాలో పోరాటం జరుపుచున్న జెనరలు స్టిల్వెల్‌సేనలకు సప్లయిలుఇవ్వు ఆనుపాలెక్‌రోడ్డు, ఇంఫాల్-టిడ్డింరోడు ఈప్రదేశములో నున్నవి. ఈరెండురోడ్లను జపానువారు స్వాధీనపరచుకొనిన జెనరలు స్టిల్వెల్‌సేనలకు సప్లయిలను నిరోధింపవచ్చును. అంతేకాక ఈరోడ్లమీదుగ సేనలకు యుద్ధసామగ్రిని తీసికొనివచ్చి ఇంఫాల్‌పైకి దాడి జరుపవచ్చును. ఇందుకొరకే జపానువారి ప్రాంతంలో తిరుగుచాడిని ప్రారంభించిరి. కావున ఏవిధంగానైన ఈరెండు రోడ్లను తమ వశమునందుంచుకొనుట మనసేనల కత్యవశ్యమైయున్నది. ఈరోడ్ల సంరక్షణకై నియమితమైన బలం ఈకార్యమునకు చాలునని యె చెప్పవచ్చును. ఇంతవరకు మన ఆధిక్యతకు ఎట్టి అంతరాయము కలుగలేదు. టిడ్డిం పావెలురోడులో ఒకప్రదేశమును జపానువారు స్వాధీనపరచుకొనినట్లు తెలియుచున్నదిగాని ఈప్రాంతానకూడ మనసేనల బలం అధికంగా వున్నందున శత్రుసేనలను ఆప్రదేశాన్నుండి తరిమివేయడం అంతకష్టమైన కార్యంకాదు.

యుద్ధప్రదేశపు విస్తీర్ణం

ఆరకానులో జరిగిన యుద్ధానికి ఇచ్చట ప్రారంభమైనయుద్ధానికి ఎంతో భేదమున్నది. ఆరకానులో యుద్ధరంగపు విస్తీర్ణమంతయు 7 చదరపుమైళ్లు మాత్రమే. ఆడవిపర్వతమున ప్రదేశమునుచే మనసేనలను 500 గజములు ముందుకు నడుపుటకు ఒకదినం పట్టుచుండెను. ఇప్పుడు యుద్ధం ప్రారంభమైన ప్రదేశపు పొడవు 180 మైళ్లు, వెడల్పు 80 మైళ్లు. ఆరకానులోకన్న ఈప్రదేశంలో కొండలు అధికంగ వున్నవి. ఒక ఇంఫాల్ సమప్రదేశంతప్ప మిగత ప్రాంతాలన్ని పర్వతమయమైనవి. ఆరకాను రంగంలో యుద్ధముచేసిన శత్రుసేనలసంఖ్య దాదాపు 10 వేలుండును. అన్నాం సరిహద్దులకు పంపబడిన జపాను సేన ఇంతకన్న కొంచం అధికంగ వుండును నే చెప్పవచ్చును. జపానుసేనలు సమప్రదేశానికి వచ్చినసమ్మిళిత ఏర్పడగల ఫలితంగూర్చి నాట్టి సందేహము లేదు. కడచినవారం ఎచ్చటకూడ జపాను విమానాల వాడాపుడి కనుపడనేలేదు.

పంకింగు వ్యాప్తి

పంకింగు, మార్చి 25:

జపానుసేనలు భారతదేశపు సరిహద్దులు దాటుటనుగూర్చి ఒకవైనా వైని కాధికారి మాట్లాడుచు జపానుసేనల ధ్యేయ యుద్ధకార్యం కొదనియు రాజకీయ సంబంధము కార్యమనియు చెప్పవలసియున్నది. భారతదేశంలో అశాంతి అల్లరులు వ్యాపింపవలయునను ఉద్దేశంతో జపానువారి తరుచుదాడి ప్రారంభించిరి.

యుద్ధవివరాలు

పాలెంగ్ముండోడులో 23 వ తేదీన మిత్రసేనల స్వాధీనమునందున్న ఒక ప్రదేశాన్ని శత్రువులు స్వాధీన పరచుకొనిరిగాని మరుసటిరోజున మే మనసేనలు శత్రువులనరించి ఆ ప్రదేశాన్ని తిరిగి స్వాధీనమొనర్చుకొనినవి. ఇంఫాల్‌కు తూర్పుగా కనుపడిన కొంతమంది జపాను సైనికులు పట్టుబడిరి. సోమ్రాకొండల ప్రాంతాన ఒక బలవంతమగు శత్రుదళమునకు మనసేనలకు పోరాటం జరుపచున్నది ఈ ప్రాంతంలో దక్షిణమున మాత్రము శత్రువులు కొంతప్రదేశం స్వాధీనపరచుకొనిరిగాని ఇతరచోట్ల పరిస్థితులేమియు మారలేదు.

23, 24, తేదీలయందు ఇంఫాల్‌కు తిరోడు ప్రాంతానయున్న శత్రుదళాలను మనసేన లడరించి వెనుకకు నట్టబడినవి.

మోరాంగనుంచోయులో మనసేనలు జపాను సేనలు పాతుజపు గ్రామాన్ని స్వాధీనపరచుకొనినవి. ఉత్తరదిక్కున జపానుసేనలు జంబాను ఆక్రమించుకొనిన పిమ్మట మోరాంగ్ లోయ పైపునకు పురోగమనం సాగిస్తున్నవి. ఈప్రాంతంలో యుద్ధం తీవ్రంగ వున్నది.

23, 24 వ తేదీలయందు మిత్రసేనలు నాలు దక్షిణ ఉత్తర బర్మాలలో పెక్కు శత్రు కేంద్రాలపై దాడులుసలిపి బాంబులు వేసి నష్టము గలగజేసినవి. బర్మా దక్షిణం రైలుమార్గంపై బాంబులు వేయబడెను. ఒక ఇంజను రెండుబండ్లు రెండు బ్రిడ్జిలకు నష్టం కలిగినది.

ఆర్థికబిల్లు

అసెంబ్లీ

తెలుగు తల్లికి—
తెలుగువారికి—

నూతన సంవత్సర అభినందనములు

రాష్ట్రపతులు రాష్ట్రప్రముఖులతోడుతను, ప్రతిపాదికులు, పురప్రముఖులు, ఆంధ్రజనులు, ఆంధ్రమహాసభ అధ్యక్షులు, మాజీమంత్రులు, మహారాజులు, ఆంధ్రప్రజ అందరి

ప్రశంసపొంది తెలుగు వెలుగు తెలిపే, దాదిసీమగాని **ఆంధ్రసర్వస్వము** మీదా చేర్చండి.

మనవారిది— మన చరిత్ర, సంపద, సంస్కృతి, పంటలు, పరిశ్రమలు ప్రణాళికలు లోటుపాటులు, తెలిసికొనుడు.

విరుదీ సందేశం— ఓర్వలేని వితావిదేశం. మూలుగులు పీల్చునేనోయీ. ఒడల మేలుకు సంతసిస్తూ, బ్రమర్చం నేర్చుకోయీ (గురుపాద)

పూనండి కీక్షి— సత్వర స్వరాజ్యం—ఆంధ్రరాష్ట్రం—అందరు చేరి పనిచేయవలసిన పనిచేయవలసిన

అభిమానులతో

విశాలాంధ్ర పబ్లిషర్స్,
రాయపేట, మదరాసు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి

"అలిరాక్స్" సింతెటిక్ యెమెరీ

"అలిరాక్స్" సరియైన యెమెరీ

తయారుచేయువారు—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమైనదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇంక మీ యిష్టమే మరి. యెమెరీనన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్స్" ఇండియా గవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. నదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకును పైమానగా బహుకొద్ది సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, : : MADRAS.

కేశలావణ్యమునకు రహస్యము

పురాతనకాలము నాటనివనుటకు సుందర కేశాలంకారములకు చాల ప్రసిద్ధిచెందినది. అందమగు తలకట్టుకు సౌందర్యమును ఎంతో పెంపొందించగలదని తెలిపెడివారు. అజంతా గుహలలో గల శిల్పచిత్రములు, చిత్రపటములే ఇందుకు నిదర్శనములు.

అందువలన నీవుకూడ కాంతిని పెంపొందించు కేశములు మరియు సౌందర్యమును పొందుము.

టాంకో కొబ్బరి తలనూనె
షాంపూ

TATA PRODUCT

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

4251

శతమూలికాదివేహ్యాము & లోహాభ్రకసిందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్రదేశమంతటా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల,
కాకినాడ తూర్పుగోదావరి జిల్లా

అంధ్రదేశమున ఒక కేంద్రములో
మూడు దినములుగా ప్రదర్శింపబడుచున్న
యేకైక తమిళ చిత్రము
జెమినీవారి

మంగమ్మ శపథం

బెజవాడ: మారుతి సినిమాలో
25-3-44 తేది.
100వ దినోత్సవము

ఎ. ఆర్. పి. భోజనశాలలు

కొన్ని ఏప్రిలునుండి ఎత్తివేయబడును

మదరాసు, మార్చి 24:—

మదరాసు జిల్లాలో నున్న ఎ. ఆర్. పి. వాళ్ళన్న డివిజనుల భోజనశాలలు 1944 ఏప్రిలు 1 వ తేదీనుండి మూసివేయబడును. అందు ఉచితంగా భోజన పదుపాయం పొందుచున్న ఉద్యోగులకు వెలకు యాభై అందుకుబడులు అలవడిన యివ్వబడును వార్డనులు బారక్సులలో స్థిరంగా నుండి "బారక్స్ డిస్పెన్సు" అమలు జరుగుచున్నందున యీ భోజనశాలలలో నష్టం కలుగుచున్నదని యిది మూసివేయబడుచున్నట్లు తెలియుచున్నది.

12 డిపోల మెస్సులు, రిపోర్టు, రెస్టోరెంటు సెంటరులందున్న మెస్సులు అనగా (భోజనశాలలు) ఎప్పటివలెనే కొనసాగుచుండును

ఈ భోజనశాలలు ఏర్పాటు వలన సుమారు 1800 మంది వార్డనులకు ఉచిత భోజనసౌకర్యం తొలగును. ఇప్పుడు తలకు రూ 12½ చొప్పున ప్రభుత్వంవారికి భర్చగుచున్నగి మెస్సులు తీసివేయుటవలన రూ 2½ లక్షలు మిగులు.

రాష్ట్రంలో విశాఖపట్నం, కాకినాడ మరి రెండుచోట్లగల ఎ. ఆర్. పి. లంచ ఎట్టిమార్పు ప్రస్తుతం తలపెట్టలేదు. నగరంలోకూడా ఎ. ఆర్. పి. శిబ్బందిని తగ్గించు సూచన ఏమి లేదు.

స్త్రీలశాఖ (ఎ. ఆర్. పి) శిబ్బంది యుద్ధానంతరంకూడా యింకో ఏడుతోనంటే స్త్రీలకు ప్రసూతిచికిత్స వినోదాలు గృహశాస్త్రము బోధించు స్థిరసంస్థ నేర్పాటుచేసి రాష్ట్రమంతా వ్యాపింపజేయుటకు ప్రభుత్వంవారు నొక స్కీము తయారు చేసిరి.

పార్సిల్సు నియమం

పెద్దగాలు అస్సాములకు 160 తులాలు, ఇతర చోట్లకు 480 తులాలకు మించినబరువు గల పోస్టువార్సిల్సు పంపబడవని పోస్టు అధికారులు ప్రకటించిరి. కాని యీ నియమం ప్రభుత్వ పార్సిల్సు. సైన్యంపార్సిల్సుకి వర్తించదు.

పెన్నాలూరిపేటవద్ద రు 2000 డోపీటీ

పెన్నాలూరిపేట సమీపమున ఆకచేళ్లలో దొంగలు మార్చి 21 వ తేదీ రాత్రి ఒక యింట్లోదూరి రూ 1500 కరన్సీనోట్లు రూ 500 విలువగల నగలు దొంగలించుకొని పోయారని యిక్కడి వార్త తెలిసెను.

ఆంధ్రమహాసభ

గాడివల్ల హరిసర్వోత్తమరావుగారి రిపోర్టు:—

ఆంధ్రమహాసభ సభ్యుల దరఖాస్తు పుస్తకములు, రసీదుబుక్కులు అనేకులు ఉద్యోగాలయమునుండి తీసుకున్నారు. వీరు వారిగా సభ్యుల జాబితాను వ్రాయుచున్నాము. కాబట్టి అందరూ తమ వద్దనున్న రిలువయున్న ప్రత్యేకమగు పుస్తకములను ఇక్కడికి పంపగోరుచున్నాను పాయిసంఘములవారి నిర్ణయము నమోదరించి ప్రత్యేకం పంపరం చేయబడును.

స్వామి శాశ్వతానందజీగారిని సాంపుటకు శనివారం సాయంత్రం 6 గంటలకు మైలాపూరు దగ్గరలోగల శ్రీ లక్ష్మీ స్వామి మొదలియారుగారి అధ్యక్షతన సభ జరుగును.

ఊళ్లో ముచ్చట్లు

తారక దారక

యుద్ధకర్మరావు ప్రస్థుతమైన, ఆ ప్రశ్న నీవు వారియుడవా? కాత్తయుడవా? అని ఎదిరించి ప్రశ్న వేస్తూ నని గిరీశం ఒకప్పుడన్నాడు. శ్రీ సురజాడ అప్పారావుగారి గిరీశం యీ మాటలు పలికి చాలాకాలమైంది. ప్రాతఃక్రాంతియు విధేయ విషయం ఎట్లా ఉన్నప్పటికీ, భాషాసామ్యము విషయంలో మాత్రం గిరీశం అవతరించిన తర్వాత చాలామార్పు జరిగింది. గిరీశం చెప్పిన మాటలలో కొంత అర్థం లేకపోలేదు. ఒక యుగంలో మహాపరాధములుగాను, మహాపచారములుగాను భావింపబడిన రజస్వలానంతరవివాహములు, వితంతువివాహములు, ఇప్పుడు అపరాధములుగాని, అపచారములుగాని కావు. ఒకప్పుడు ఆలయంలోనికి అస్పృశ్యులను రానివ్వడమే మహాపాతకమన్నారు. ఇప్పుడు అస్పృశ్యులను ఆలయంలోనికి రాకూడదని నిషేధించడంవల్లనే భగవంతుని ఆగ్రహానికి పాత్రులు మనుతామని గ్రహిస్తున్నాము. కొన్నికొన్ని అపరాధములకు యమలోకంలో కొన్నికొన్ని దండనలు విధిస్తారని గరుడపురాణంలో (అనగా యమధర్మరాజుగారి పీనలకోడ్డులో) జాబితా వ్రాయబడియున్నాయి. కాని, ఆ గరుడపురాణంలో ఆ శిక్షలు, ఆ నేరములు, ఏనాడో, జాబితాను వ్రాశారు. ఆ నేరాలలో కొన్ని యిప్పుడు నేరాలు కావు. అన్నం విక్రయించడం అప్పుడు మహాపచారమన్నారు. కాఫీహోటలు పెట్టినా, హోటలు పెట్టినా యీ యమకొలంలో ప్రజోపకారకమైన మహాసంస్థ నొకదానిని నిర్వహించినట్లే. అటువంటి హోటలు యజమానికి పునరావృత్తిరహితశాశ్వతబ్రహ్మలోకప్రాప్తి కావాలి కదా? అవసరమే గాని, "యమ మహిషభుంటికా నిపాదము" వాసివీనుల బడనేరదు. పితృకార్యములన్నూ, శ్రాద్ధములన్నూ వచ్చినప్పుడు, నిత్యకృత్యవిధిగా కాఫీపదమనం ప్రాతఃకాలం చేసినతర్వాత నిష్ఠగా పితృతర్పణములు విడువవచ్చు. ఇది ఆచార మని ఏ యమధర్మరాజుగారూ కూడా యీకాలంలో వాపించడానికి వీలులేదు. శవ విధించడానికి అంతకన్నా వీలులేదు. నిరతాగ్నిహోత్రులైనవారు ప్రాతఃకాలం ఒక్కలంకాకుచుట్టి వెలిగించి "బ్రహ్మకర్మ సమారభే" అన్నట్లుగా బాహ్యాకర్మకాండ ఏవిధంగా ప్రారంభిస్తారో భారాభిర్లీ ఉపాసకులుకూడా అంతే. శాఖీమతస్థులు, భక్తిమతస్థులు, ధూమపానమతస్థులు పీరందరూ పరిశీలించి పరస్పరవిద్వేషం లేకుండా స్వమతపరమతవిద్వేషం లేకుండా సమ్మేళనమై సత్వజన సామాన్యంగా కాఫీ, టీ, ధూమపానములను అందరూ చేస్తూ ఉండెడివారు. ప్రతిమతస్థులలో పరిస్థితి ఇదే. ఇప్పుడు అటువంటి శాంతరస్యం వృద్ధిపొందుతూ ఉన్నదని తలుస్తాను. అద్వైతులకూ, ఉన్నవైష్ణవులకూ, శైవులకూ, వైష్ణవులకూ ప్రబలియుండిన విద్వేషంగాని యీకాలంలో లేదు. "తండ్రి మధ్వాచారి తనయుడాచార్యుడు" ఇటువంటి సమ్మేళన సామరస్యం ఒక యుగంలో తప్పనన్నారు ఇప్పుడు తప్పకుండా ఉండాలన్నారు. గనుక పూర్వకాలపు యమధర్మరాజుగారి పీనలకోడ్డుప్రకారంగా యిప్పుడు శిక్షలు విధించడానికి వీలులేదు అ యుగధర్మం, ఆ యుగధర్మం యిప్పు డమలులో లేదు. కనుక పాతయమధర్మం పోయి, క్రొత్త యమధర్మం వచ్చాయి. ఇంకా చెప్పగా అప్పుగారైన పాలవిశేషం వలన మధ్యస్థుడు గిరీశంగారు విద్యోన్మత్తుడు పీడకలవలెం కేవలం తోకాన్ని మరచిపోయి ఆ యుగధర్మం ప్రకారం ఆ విషయం క్రొత్త యమధర్మ గ్రహించగలరు గాని ప్రాత యమధర్మ గ్రహించలేదు.

యమధర్మం అంటేనే కాలధర్మం అనగా మరొక పేరు "కాలుడు." ఇది కాలం అని పరిపాటిగా అందరూ అన్నారు ఆకాలాలు వెళ్లిపోయినాయి. ఇప్పటి కాలం కాదు. ఇది యమకాలం అనేకాలాలు వచ్చాయి. ఏవస్తువులు మారినా, కంట్రోలు-రేయ్యనికి కంట్రోలు-బట్టలకు కంట్రోలు-పిండులకు కంట్రోలు-మంగలుకు కంట్రోలు వ్యాపారప్రపంచమంతా కంట్రోలు-జీవిత వ్యాపారమంతా కంట్రోలు మనుష్యప్రయాణాలకు మించి ఏరీ అంటకూడదు ప్రయాణం మించి ప్రయాణంకూడా చేయకూడదు. ప్రతివానికి నిర్ణీతప్రయాణం - ప్రతివానికి నిర్ణీతస్థానం - తిరుగులు మనుష్యకాలం. ఇది నియమకాలం కాకపోతే, పంక్తి ఉపకాలంలో ఉండిపోయి పంక్తి పరిపాదిన - అంతర్జాతీయ నీతినియమం కనుమరుగయ్యాక, యీ యమకాలం వచ్చింది నీతిగోడలు నిర్మాణం.

ఈ యమకాలం ఎప్పటికి వస్తుందో ఎవరు చెప్పగలరు? తారతమ్యంలో నిర్ణయగా చెప్పగల సిద్ధాంతులు లేరు.

కాంగ్రెసు నాయకులను విడుదల చేయాలి

పంజాబు స్త్రీల తీర్మానం

లాహోరు, మార్చి 25.

కాంగ్రెసు నాయకులను చెరవిడిపించాలనీ, జాతీయప్రభుత్వం వెంటనే ఏర్పడవలెనని పంజాబురాష్ట్ర స్త్రీల ఆత్మరక్షణ సంఘము సభలో తీర్మానించబడింది. సభలో సభకు కేంద్రమైన సభ్యురాలు శ్రీ రాధాబాయి సుబ్బరాయన్‌గారు అధ్యక్షత వహించారు.

శ్రీమతి రాధాబాయి సుబ్బరాయన్‌గారు

లాహోరు, మార్చి 25:

డాక్టరు సుబ్బరాయనుగారి పత్నియైన శ్రీ రాధాబాయి సుబ్బరాయనుగారు నేటి ఉదయం విలేకరులతో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి మాట్లాడినారు. కేంద్ర శాసనసభలో కాంగ్రెసు, లీగు, షెడ్యూలు పక్షముల సహకారం విషయమై ప్రత్యేకం సంప్రదించారు.

పెసిఫికులో మరి 11 జపాను నావల ముంపు

వాషింగటన్, మార్చి 24:

అమెరికా జలాంతర్గాములు పెసిఫికులో మరి 11 జపాను నావలను ముంచినవని అమెరికా నౌకాశాఖ నేడు ప్రకటించెను. అమెరికా జలాంతర్గాములు యింతవరకు ముంచినవిగాని లేక యితర విధముగా నష్టపరచినవిగాని శత్రునావల మొత్తం సంఖ్య 658.

రాయిటర్

లండన్, మార్చి 25:

జపానులో క్రొత్తగా నల్లకు సేనానులు నియామకమైనారు. అందులో ఇద్దరు వైస్రాయిపతులని జపాన్ వార్తాసంస్థ ప్రకటించింది. ప్రాచ్య భాగ వైస్రాయిపతి నామధేయం ఫుకుడు. పశ్చిమభాగ వైస్రాయిపతి పేరు సడాకిషిమె మూరా.

లాహోరు, మార్చి 24:—

పంజాబుప్రధాని తండ్రి పేజక్ జనరల్ నవాబ్ కే ఉమర్ హయాత్ ఖాన్‌గారు మరణించారన్న తీవ్రవార్త అందినది. ఆయన రులలో వున్న ప్రధానికి టెలిఫోనుపై రాగా నే ప్రధాని బయల్దేరినారు.

ఫాసిస్టు రాజ్యాల సైనికులు, వాళ్లకు సైనికులు తండోపతండాలుగా అటుల కొలదీగా యుద్ధరంగాలలో మరణిస్తూనారు వీళ్లంతా వీరస్వర్గానికి వెళ్లి రంటారా? యమలోకానికి వెళ్లి రమటుందా. యమలోకం, యీ ఫాసిస్టులతో, యీ నాజీలతో చాలా కరకు నిండిపోయి యుంటుంది. యమరాజ్యం అంతా ఫాసిస్టురాజ్యంగా మార్పు చెంది ఉంటుంది. అక్కడి ఫాసిస్టుప్రాబల్యం అంతగా ఉన్నప్పుడు క్రొత్తగా మరణించి ఫాసిస్టుతత్వాన్ని దండించే దండాధికారి, ఫాసిస్టుపాతాధిపతిగా మారుతున్నాడు. ప్రాతియమధర్మరాజు ఫాసిస్టుతత్వం మహాపాతకమన్నాడు. ఫాసిస్టుపాతకులను అసిపత్రవనంలో కసిమసంచేసినన్నాడు. క్రొత్త యమధర్మరాజు వచ్చి "యీ ఫాసిస్టిప్రపంచంలో ఫాసిస్టులు ఎక్కువేమిటి?" అన్నాడు. కాని, ఫాసిస్టి ప్రపంచమే ఫాసిస్టుప్రపంచం అని అంగీకరించారు. అది అటుపోతే, యమధర్మరాజుకు నరకరాజ్యాధిపత్యమూ లేదు. నరకరాజ్యాధిపత్యం యీ లేదు. ఈ సామ్రాజ్యవాదాలతో ఉన్నదంతా ఫాసిస్టిప్రపంచమే. ఇకపోతే గట్టంబాదాలే అంతర్జాతీయాలైనవి, అందరూ సర్వసమానులై, ముక్తకర్మధర్మయుతులై ప్రాతిస్వీకారసర్వమానవసమత్వతోడ భూలోకం స్వర్గలోకమైతే, యమలోకం అనే కిపాస్టి పదం పూర్తిగా రద్దుకావలసి వస్తుంది. యా ఇకపై ఇక ఉద్యోగం అధికారం ఉండవు అనేటటువంటి యిష్టం లేదు ఫాసిస్టుతత్వాన్ని నామరూపాలు లేకుండా చేస్తాననేటారు. కాని, ఆకేకతో, ఆకూపంతో అది తీరపోయినప్పటికీ, యుద్ధం మళ్ళీ రూపంలో అది ఉంటుందేమో? ఇది యమసమస్యా. ఇదే యుద్ధానంతరసమస్య.

యుద్ధానంతరం ప్రపంచమంతా పరిపూర్ణతమైన ప్రమాణాలు అవసరం ఎక్కువగా కలిగి కొరవలు రేగి పాడుపడ్డాయి. కాని ప్రస్తుతం సమృద్ధిగా కష్టపడుతూ లభించక యుద్ధక్షేత్రాలలోకుపోతూ ఎంతో సంపన్నగాదిపడుచున్న చేమకోలలసిన్నిలో అనుభవించే ఆర్థికమాత్రి పేపుస్థాయికంటే తీరుకపోయినంగా ఉంది. సంగ్రామమనంతరం స్వస్థుయుద్ధమాత్రం క్రొత్తపద్ధతిగా ఇల్లు [illegible] ఉన్నవి [illegible] తలలు [illegible] ఎండుగ దుమారాలు [illegible] ఒక్కొక్కటి [illegible] ఆదాయాన్ని. కాని, సంవత్సరాలు సంకుగకు ఆరాధించబడిన [illegible] ఏదీ లేదు [illegible] నమస్కారం [illegible] "కాలధ్యాన" [illegible] [illegible] తారతమ్యాలు [illegible] ఏ [illegible] ఏ [illegible] ఏ [illegible] తారతమ్యాలే! తారతమ్యాలే ఏమనాలి

భావన చారి

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

1919 సం॥ అక్టు 10 వ్వ పరిణామచేయబడిన 1919 సం॥రము మద్రాసు సిటీ మునిసిపల్ యాక్టు 4 సెక్షన్ 98-A (2) నుసరించి 1944-45 సం॥కు బండ్లు, జానపదులమీద పన్ను విధించుటకుగాను బహిరంగ ప్రకటన.

ప్రజలకు యిందుమూలమున తెలియజేయునదేమనగా, 15-3-1944, 21-3-1944 తేదీలలో జరిగిన సమావేశములలో మద్రాసు కార్పొరేషను కౌన్సిలువారు 1-4-1944 తేదీనుండి బండ్లు, వాళ్లమీద విధించవలసిన కెట్లప్రకారము పన్నువిధించుటకు తీర్మానించియున్నారు.

నెం	వాహనముల వివరములు.	అర్ధ సం॥రము పన్నురేటు రూపాయలు	
		ఒకటవ మరియు ఒకటవ అంతస్తులో	
		రూ.	రూ.
1.	బండ్ల (స్ప్రింగులులేకుండా యీ తరగతిలో చేరు యితరబండ్లున్ను) 3" జడల్పుకు తక్కువగానున్న యినుపపైరులు గలవి.	8	4
2.	3" అంతకు దొక్కువ జడల్పు యినుపపైరులు గల బండ్లు.	4	2
3.	గాలి స్పోర్లుగల బండ్లు	4	2
4.	ప్రైవేటు ఆవరణలలో ఇనుప పట్టాలమీద నడుచు ట్రాలీలు లేక ట్రక్కులు.	2	1
5.	కొయ్య లేక యినుపపైరు చక్రములు గల పీల్ బారోస.	..	1
6.	గాలి స్పోర్లుగల పీల్ బారోస.	...	0-8-0
7.	సైకిల్ లేక త్రిచక్రికల్	(ఎనిమిది అణాలు) డిక్కు ఛార్జు ఒక అణాయున్నూ అర్ధ సం॥రానకు ఒక రూపాయి.	

కమిషనర్ పబ్లిసిటీ మెటీరియల్, రిప్పను బిల్డింగ్సు, మద్రాసు 23-3-44.

ఓ. పుల్లారెడ్డి, కమీషనరు.

వేడీలు **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0
1168

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును. ప్యాసింగ్‌షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు 2½ అణాలు.

నాణ్యమైన ఆకు, అధునాతనమైన యంత్రాలు, పదును చేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా లియూరంపు. యివన్నీ కలిసి ప్యాసింగ్‌షో వాడువారికి ఆరోగ్యము, ఆనందము చేకూర్చును.

P.S.C./79

పిల్లలకు ప్రశస్తమైన ఆహారం



Madras Agents: SAIRAM & Co., Triplicane.
Manufacturers:— The Annapurani Products, Kumbakonam

GRIPE-COL

గ్రైపుకాల్

పిల్లలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన పిల్లలకు యిచ్చిన, వైవ్యాధులను రానివ్వకపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.



పూవువలె లావణ్యమైనది



ఫ్లోరీస్నో, ఫ్లోరీకోల్డు క్రీం శరీరమును పుష్పమువలె నాజూకుగా నుంచునని చాలకాలం నుంచి ప్రసిద్ధిబడిసింది. ఇపుడు వాటిని విశేచనా పరులందరును సౌందర్య ప్రవృద్ధికి విశేషముగా వాడుతున్నారు. పగలు రాత్రి విడువకుండ ఫ్లోరీస్నో, ఫ్లోరీక్రీములను వాడండి.

FLORY LIMITED
P. B. No. 875, BOMBAY
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు
సౌత్ ఇండియా యేజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మోహంపచేయు ముఖరాగమునకు

కాంతి

టాయిలెట్ సోపు.



కొవ్వు సంబంధము లేనిది

కాంతి ఆయిల్ మిల్స్, తిరుచినాపల్లి. (Reduced) బాడాల పొళాలు 15. సేల్స్ డిపో: 21, ఈరోడ్రోడ్. మదురై.

క్రాస్వర్డ్ పజిల్ నిది

ఉపయోగించి అన్ని దగ్గులను నివారించుచు కొనుడు

40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ పాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

ఫ్లోరిడ్లు, త్రాగివుంగు పదార్థములు కావలెను.

మలే కెమికల్ వర్క్స్ బెజవాడ.
మద్రాసు అరుణాచలాచారిత్ ప్రైవేటుకే.



ఐ. సి. యస్. ఉద్యోగికేసు

మద్రాసు రాజధాని మేజస్ట్రేటు సాక్ష్యం

21, 22, 23 తేదీల విచారణ వివరాలు

(స్వకీయ విలేఖరి)

రాజమహేంద్రవరము, మార్చి 21:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్., కె. అచ్యుతరామయ్యగారి మీద తేబడిన కేసులో స్పెషల్ మేజస్ట్రేటు గారు బహద్దరు జి. యస్. రామమూర్తిగారు నేడు యిద్దరు ప్రాసిక్యూషన్ సాక్షులను విచారించిరి.

కళావంతుల సంఘమునకు జెందిన శ్రీ యస్. కిరణంకట్రావుగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 93 వ సాక్షిగా విచారించిరి. తాము 1941 లో జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారి దగ్గర వక్క స్టేటుమెంటును యిచ్చితి మనియు, తరువాత రివిన్యూబోర్డు మెంబరుగారి ఎదుట స్టేటుమెంటును యిచ్చితి మనియు, పోలీసుసూపరింటెండెంటుగారి దగ్గర యిచ్చిన స్టేటుమెంటులో యథార్థమును చెప్పితిమనియు, రివిన్యూ బోర్డు మెంబరుగారి దగ్గర నిజమును చెప్పలేదనియు సాక్షి చెప్పెను. తహశీలుదారు విశ్వాసం, రెండవముద్దాయి అచ్యుతరామయ్య, సురలింగాచార్యులుగార్లు తమ్ము కొట్టాలో ధనిశేశ్వరం తీసికొనివెళ్లి రనియు పోలీసుసూపరింటెండెంటుగారి దగ్గర ఇచ్చిన స్టేటుమెంటు పోలీసువారి బలవంతము మీద యిచ్చిన స్టేటుమెంటు అని చెప్పవలసినదిగా తమకు రెండవ ముద్దాయి సలహా యిచ్చెననియు, 2 వ ముద్దాయి తమకు రు. 20 కూడా యిచ్చెదమని చెప్పెననియు, 1 వ ముద్దాయి పెద్ద ఉద్యోగియనియు, వారికి అనుకూలముగా సాక్ష్యము చెప్పవలసి వచ్చినదనియు 2 వ ముద్దాయి తమ్ము బెదిరించెననియు, 2 వ ముద్దాయి మరొక తహశీలుదారు విశ్వాసంగారును, సురలింగాచార్యులుగారును బెదిరించిరనియు, తా మేమియు లంచము పుచ్చుకొనలేదనియు, భయపడి రెండవ ముద్దాయి చెప్పెనప్రకారము సాక్ష్యమును చెప్పితి మనియు సాక్షి చెప్పెను. సాక్షులకు జట్కా ఖర్చులను, భోజనము, ఫలహారముల ఖర్చును రెండవముద్దాయి పెట్టుకొనెనని సాక్షి చెప్పెను.

ఒకటవ ముద్దాయివ్యాయవాది క్రాసుపరీక్షచేయగా తాము జిల్లానూపరింటెండెంటుగారిదగ్గ వాగ్మూలమును తెలుగున యిచ్చితి మనియు, దానిని ఇంగ్లీషులోనికి ఎవరో పోలీసు ఉద్యోగి తర్జుమాచేసెననియు సాక్షి చెప్పెను. సూపరింటెండెంటుగారి దగ్గర యిచ్చిన వాగ్మూలమును తమకు చదివి వినిపించలేదని బోర్డు మెంబరుగారిదగ్గర చెప్పినట్లు జ్ఞాపకము లేదని సాక్షి చెప్పెను. తాము 1941 లో జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారి దగ్గర యిచ్చిన వాగ్మూలములు యథార్థమైనదనియు, లంచము తిని బోర్డుమెంబరుగారి దగ్గర అసత్యములను చెప్పితి మనియు సాక్షి చెప్పెను.

రివిన్యూబోర్డు మెంబరుగారిదగ్గరయిచ్చిన వాగ్మూలములోని యీ క్రింది వాక్యములను చదివి వినిపించిరి.

"నన్ను పోలీసుస్టేషనుకు తీసికొనివెళ్లి నన్ను అట్లు చెప్పమని బెదరించిరి. కొట్తెదరని భయపడితిని. అందుచేత జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారి దగ్గర అట్లు చెప్పితిని" అట్లు చెప్పినట్లు తమకు జ్ఞాపకములేదని సాక్షి చెప్పెను. తరువాత రివిన్యూబోర్డు మెంబరుగారు వేసిన ప్రశ్నలను, సాక్షియిచ్చిన జవాబులను చదివి వినిపించిరి.

ప్రశ్న:-మన్నేపల్లి సూర్యనారాయణని గురించి నీ కేమి తెలుసును.

జవాబు:-నాకు మరిషిని తెలుసు కాని అతనినిగురించి నాకేమియు తెలియదు.

ప్రశ్న:- అతనిని జట్కాలో తీసికొని వెళ్లితివా?

జవాబు:-లేదు.

ప్రశ్న:-జట్కాలో అతనిని తీసికొని వెళ్లినట్లు జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారితో చెప్పితివా?

జవాబు:-అవును-అప్పుడు జట్కాకట్టితిని- అప్పుడు త్రాగియుంటిని.

పై ప్రశ్నలను-జవాబులను చదివి వినిపించగా రివిన్యూబోర్డు మెంబరుగారు తమ్ము మన్నేపల్లి సూర్యనారాయణగారిని గురించి ఏమియు ప్రశ్నలు వేయలేదని సాక్షిచెప్పెను. వాగ్మూలము మీదమన్న వేలిముద్ర తమదేనని సాక్షిచెప్పెను.

రెండవముద్దాయి క్రాసుపరీక్ష చేయగా తమ జట్కా నిమిత్తము అచ్చుతరామయ్యకటుకు పంపిరనియు; శ్రీ మన్నేపల్లి సూర్యనారాయణగారిని, ఒక ఫ్లీడరు సుబ్బాస్తాను తమ జట్కాలో బొమ్మూరుపెట్టకు తీసికొని వెళ్లితిమనియు, అంతట ఒకకారు వచ్చి సుబ్బాస్తాగారి చేతిలోనున్న కాగితములను లాగుకొని, మన్నేపల్లి సూర్యనారాయణగారిని బలవంతముగా లాగుకొని పోయిరనియు, యీ విషయములను గురించి జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారికి చెప్పితి మనియు సాక్షి చెప్పెను. రెండవ ముద్దాయి సలహా ప్రకారము యీ విషయముల గురించి తమకు ఏమియు తెలియదని బోర్డు మెంబరుగారిదగ్గర చెప్పితినని సాక్షి చెప్పెను. 2 వ ముద్దాయి యింకను క్రాసుపరీక్ష చేయగా చింతల చిన్నమ్మాయిని తెలుసుననియు తమది, ఆమెది కొకినాడయే యనియు ఆమె తురకల వీధిలో కాపురముండెదనియు, చిన్నమ్మాయిని తమ జట్కాలో నెక్కించుకొని బొమ్మూరుపెట్టకు తదితరప్రదేశములకు తీసికొని వెళ్లుచుండెడివాడననియు, 1942 లో చిన్నమ్మాయి మదరాసులో నుండెననియు సాక్షి చెప్పెను.

కోర్టువారు క్రాసుపరీక్షచేయగా బోర్డు మెంబరుగారి ఎదుట తమ వాగ్మూలము ఐదు నిముషములైనను పట్టలేదనియు, తమ ఎదుట తమ వాగ్మూలమును బోర్డు మెంబరుగారు వ్రాసుకొనలేదనియు, బోర్డు మెంబరుగారి గదిలో నుంచి తాము బయటకు వచ్చిన అరగంటకు తమ వేలుముద్రను తీసికొనిరనియు, తమ వాగ్మూలమును చదివి తమకు తెలుగులో చెప్పలేదనియు సాక్షి చెప్పెను.

అంతటితో నేటికి విచారణ ముగిసెను.

22 వ తేదీ విచారణ

హెడ్డుకనిస్టేబులు అబ్దుల్ సత్తారుగారిని 95-వ ప్రాసిక్యూషన్ సాక్షిగా విచారించిరి.

96 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా ప్రాసిక్యూటింగు సబుఇన్స్పెక్టరు శ్రీ లక్ష్మణ బిసాయిగారిని పరీక్షించిరి. తాము 1941 మే నెలలో కాకినాడకు బదిలీఅయి పోవువరకు రామచంద్రపురం బంగారపు బిళ్లకేసులో పనిచేసితిమనియా, ఏదోకక వంకమీద యీకేసులో అనేకవాయిదాలు పడినవనియు, ఒకటవముద్దాయి వాయిదాలు యిచ్చుచుండెననియు, కేసుకుసంబంధించిన ఆస్తిని కోర్టులో ఎప్పుడు చూడలేదనియు సాక్షి చెప్పెను. తాము కాకినాడకు బదిలీ అయివెళ్లిన తరువాత బంగారపుకేసు కంప్లెయింటు తమనుకలుసుకొనెననియు, కేసువిచారణకు రాకుండా వాయిదాలు పడుచుండుటచే తమకు ఆదుర్దాగా నున్నదని కంప్లెయింటు చెప్పెననియు, అంతట తాము రామచంద్రపురం పోలీసు సబుఇన్స్పెక్టరుగారికి యీకేసు విషయమై జిల్లా మేజస్ట్రేటుగారికి వ్రాయమని సలహా నిచ్చుచు కంప్లెయింటు ద్వారా ఉత్తరమును పంపితిమనియు, యీకేసులో ఏదో కొంత మదర్గోది జరుగుతున్నదని ఉత్తరములో వ్రాసితిమనియు, స్వామినాథన్ గారినే తాము అనుమానించితిమనియు సాక్షి చెప్పెను.

గోపిశెట్టి వెంకటస్వామికేసులో కూడ తాము పనిచేసితిమనియు, ముద్దాయి వెంకటస్వామినద్దకుండి పోలీసువారు వకవంద రూపాయినోటును వశపరుచుకొనిరనియు, యీ నోటును కోర్టుకాగ్జులో మార్కు చేయించుటకు ప్రయత్నించితిమనియు, కేసుకు సంబంధించిన ఆస్తికాదని మేజస్ట్రేటుగారు అభిప్రాయపడి అట్లు మార్కు చేయుటకు అంగీకరించలేదనియు సాక్షి చెప్పెను.

మేజస్ట్రేటుకే జరిమానా సొమ్ములను, కేసు ఆస్తులను అప్పగించెదమని సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి వకీలు క్రాసుపరీక్ష చేయగా మేజస్ట్రేటుకు స్వయముగా కేసు ఆస్తిని అప్పగించిన ఒక హెడ్డుకనిస్టేబులుకాని, కనిస్టేబులు పేరు కాని జ్ఞాపకము లేదనియు, 5 వ ప్రాసిక్యూషన్ సాక్షి పోలీసు సబుఇన్స్పెక్టరు పుల్లయ్యగారి సాక్ష్యమనుచుండగా వందరూపాయనోటును మార్కుచేయించుటకు ప్రయత్నించితి మనియు, వందరూపాయి నోటును ముద్దాయిస్వంతే ఆస్తిగా పోలీసువారు పంపిరనియు, కేసు డయిరీలో కాని, తాము రోజు వ్రాసే డయిరీలోకాని, మరి ఎక్కడను కాని వందరూపాయినోటును మార్కుచేయించుటకు ప్రయత్నించిన విషయమున వ్రాయలేదనియు సాక్షి చెప్పెను. వందరూపాయనోటును మార్కు చేయించుటకు ప్రయత్నించినప్పుడు కేసుకు సంబంధము లేకుండా కోర్టులో హాజరయిన ఒక్క ఫ్లీడరు పేరు కాని జ్ఞాపకములేదని సాక్షి చెప్పెను.

రామచంద్రపురం బంగారపుబిళ్ల కేసులో బాయింటు మేజస్ట్రేటుకోర్టులో దాఖలు చేయబడిన ఆస్తులకు రసీదు యివ్వలేదని 1941 జనవరిలోనే తమకు తెలుసుననియు, అనవసరముగా యీ కేసులో వాయిదాలు పడుచుండెననియు సాక్షిచెప్పెను. ఒక పర్యాయము జిల్లాపోలీసు సూపరింటెండెంటుకు పంపినకేసు ప్రోగ్రెసు రిపోర్టులో ముద్దాయిలు, ముద్దాయిల పక్షమున వకీళ్లు, ప్రాసిక్యూషన్ వారు కోర్టులో హాజరయినప్పటికి కేసు అనవసరముగా వాయిదాపడినదని వ్రాసితిమనియు, రామచంద్రపురం బంగారపు బిళ్లకేసు ఒకటవ ముద్దాయి జబ్బుగా నుండి అనేకమాసములు ఆసుపత్రిలో నున్న సంగతి తమకు తెలియదనియు సాక్షి చెప్పెను. ఏవక్క వాయిదాకు కూడా ముద్దాయి ముద్దాయిలు హాజరు కాలేదన్న విషయమును కాదన గలరా యని అడుగ కొన్ని వాయిదాలకు కొంత మంది ముద్దాయిలు హాజరు కాలేదని సాక్షిచెప్పెను. రామచంద్రపురం సబ ఇన్స్పెక్టరుగారికి వ్రాసిన ఉత్తరములో స్వామినాథన్ గారి పేరు ఏల వ్రాయలేదని అడుగ పెద్ద ఉద్యోగి అగుటచే భయపడి వ్రాయలేదని సాక్షిచెప్పెను. ఒకటవ ముద్దాయి స్వామినాథనుగారి మీద తమకుగల అనుమానమును గురించి పైఅధికారులకు ఏమైన వ్రాతమూలకముగా తెలియజేసితిరా యని అడుగలేదని సాక్షిచెప్పెను. ఈ విషయమై ఎడిషనల్ జిల్లా పోలీసు సూపరింటెండెంటు రాన్సనుగారికి మాత్రము సంభాషణలో తెల్పితిమని సాక్షిచెప్పెను.

ఇంకను క్రాసుపరీక్ష చేయగా జరిమానా రిజిస్టరులో సుమస్తా వ్రాయుననియు, సంతకముల నిమిత్తము సుమస్తా రిజిస్టరును ఆఫీసరుమేడుటపెట్టుననియు సాక్షి చెప్పెను. తాము రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగా నుండగా జరిమానా రిజిస్టరులో నున్న మూడు కాలములలోను సంతకము పెట్టినది లేనిది చెప్పలేమనిరి. సెలవరి జరిమానా స్టేటుమెంటుమీద ఎన్ని పాడి అక్షరముల సంతకములు, పూర్తి సంతకములు పెట్టవలెనో యిప్పుడు వివరముగా చెప్పలేమనిరి. రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగా తాము పనిచేసిన కాలములో జరిమానాల స్టేటుమెంటులకు ఆఫీసు కాపీని తయారు చేసెడివారో, లేదో చెప్పలేమనిరి. ఒక ఆఫీసు కాపీని 8-5-39 తేదీ నల 1/5 పెనుసులు ఎంట్రీని సాక్షికి శ్రీ అవసరాల రామారావుగారు చూపించిరి. చూపించిన ఆఫీసు కాపీ సెలవరి జరిమానాల స్టేటుమెంటు కాపీ అవునో కాదో చెప్పలేమనిరి. 1/5 అనగా 1/5 దగ్గర పాడిసంతకము వకటి పెట్టవలెననియు, ఆఫీసుకాపీమీద రెండు పాడిసంతకములు చేయవలెననియు సూచన కాదాయని అడుగ తాము చెప్పలేమనిరి. "మామూలుగా సుమస్తా పెట్టు కాగితముల మీద మేము సంతకము చేయుదుము. అందుచేత యీ వివరములు మీకు తెలియవు" అని ప్రశ్నింప "అన్ని కాగితములను చూచుకొనిన కాని సంతకము చేయను" అని సాక్షి చెప్పెను.

1989 ఏప్రిల్ నెలలో ట్రెజరీకి జరిమానా సొమ్ము పంపుటలో ఏడు రోజులు ఏల ఆలస్యమైన దని ప్రశ్నింప రికార్డులు పూర్తిగా చూచిన కాని జవాబు చెప్పలేమనిరి. ఆస్తులను తనికీ చేసి మూడు నెలల కొక సారి పంపవలసిన స్టేటుమెంటును పంపితిమో, లేదో చెప్పలేమనిరి. విలువను ఆస్తులను సేఫ్‌కస్టడీ నిమిత్తము ట్రెజరీకి పంపి, తిరిగి తెప్పించుచుంటిరా లేదో చెప్పలేమనిరి.

"2-5-39 తేదిని 20 రూపాయలు వసూలుకాగా ట్రెజరీకి పంపబడినవి; చెలాను నెంబరు వ్రాయబడలేదు. దానికి సంజాయిషీ యివ్వగలరా" యని స్వామినాథన్ గారి వకీలు అడుగ్గా చెలాను నెంబరు వ్రాయుటకు కాలము లేదనిరి "ఉద్యోగి సుమస్తాను అనుమానించినచో జాగ్రత్తగా మాచుకొని చెలాను నెంబరును నోటుచేయుము." అని కూడ సాక్షి చెప్పెను. ఆస్తులను హెడ్డు సుమస్తాగారి ఎదుట పార్టీలకు యిచ్చివేయు పద్ధతిని మీరు అంగీకరించితిరికాదా యని అడుగ తాము ఎప్పుడు అట్లుచేయలేదని సాక్షిచెప్పెను. సుమస్తా ఆస్తుల జాబితాను రిజిస్టరులో వ్రాయుటకును, ఆఫీసరు సరిచూచి సంతకము చేయుటకును కొన్నిరోజులు వ్యవధియుండును కాదా యని ప్రశ్నింప వ్యవధియుండవచ్చుననియు, జాగ్రత్తగా మాచుకొనిన పిమ్మటనే సంతకము చేయుదుమనియు సాక్షి చెప్పెను.

రెండవ ముద్దాయి క్రాసుపరీక్ష చేయగా జరిమానా వసూలయి, పదకొండవ కాలములో ఆఫీసరు సంతకముచేసిన తరువాత యీ సొమ్ము ట్రెజరీకి పంపు బాధ్యత ఆఫీసరుదని సాక్షిచెప్పెను.

శ్రీ ఎక్జామినేషనులో ఆస్తుల రిజిస్టరులో ఆస్తులను సుమస్తా వ్రాయుకాలమందు ఆస్తులు ఆఫీసరువద్దనే యుండునని సాక్షి చెప్పెను.

ఈ సాక్షి క్రాసుపరీక్ష పూర్తి అయిన పిమ్మట నేటికి విచారణ ముగిసెను.

23 వ తేదీ విచారణ

ప్రాసిక్యూషన్ పక్షమున 97 వ సాక్షిగా మదరాసు ఆరవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ ఆర్. కోటీశ్వరరావునాయుడుగారిని విచారించిరి. తాము పది సంవత్సరములనుండి సబుడివిజనలు మేజస్ట్రేటుగా పనిచేయుచున్నామనియు, రాజమండ్రి సబుడివిజనలు మేజస్ట్రేటుగా మూడుమాసములు 1939 లో పని చేసితిమనియు, రసీదు పుస్తకము తమవద్దనే యుండెడిదనియు, జరిమానా వసూలు కాగానే ఆనాడుకాని, మరునాడు కాని ట్రజరీకి పంపెడివారమనియు, ట్రజరీకి డబ్బుపంపుటలో ఏమైన ఆలస్యముండినచో తగినకారణములను రిజిస్టరులో వ్రాయనిచో, శాఖాలికముగ సొమ్ము అపహరింపబడెనని తలంపబడునని యు సాక్షిచెప్పెను. చెలానుపై నెంబరు ట్రెజరీ ఆఫీసరు వేయుననియు, చెలాన్ ప్లీడరు కాపీ పార్టీకి యివ్వబడునని యు, చెలాన్ నెంబరు 16వ కాలములో తరుచు వ్రాయుదురనియు, చెలాను నెంబరు వ్రాయుటకు కాలము లేదనియు, సుమస్తాకు జరిమానాలను వసూలు చేయుటకు కాని, వైఆర్డరు రసీదులను యిచ్చుటకు కాని అధికారము లేదనియు, 51 వ ఫారముతో పోలీసువారు కోర్టుకు పంపు ఆస్తులను మేజస్ట్రేటు పుచ్చుకొని, రసీదు యిచ్చుననియు, ఆస్తులను తన స్వాధీనములోనుంచుకొనుటకు సుమస్తాకు అధికారములేదనియు, ఆస్తులు ముట్టినట్టు రసీదు యిచ్చుటకు సుమస్తాకు అధికారము లేదనియు, మేజస్ట్రేటులేనప్పుడు ఆస్తులను పార్టీలకు యిచ్చివేయుటకు ఎవ్వరికి అధికారములేదనియు సాక్షి చెప్పెను.

పెరమసెంటు అడ్వాన్సు సొమ్ము మేజస్ట్రేటు దగ్గరనే వుండుననియు, ఏబది రూపాయలకు మించిన కంటింజెంటుబిల్లులు పార్టీ పేరట యివ్వవలెననియు, కేసును తమ కింద మేజస్ట్రేటుకు పంపునప్పుడు బోర్డు ఆర్డరు వుండవలెననియు, తిరిగి తమ ఘంటలాక్కి తీసికొనినప్పుడుకూడ బోర్డు ప్రోసిడింగు వుండవలెననియు, తమ డివిజనులో కేసులు ట్రాన్స్ఫరుచేసినప్పుడు జిల్లా మేజస్ట్రేటుకు తెలుపవలసిన అగత్యము లేదనియు, కేసు ఘయిలు డాకట్టుమీద వ్రాయు విషయములకు మేజస్ట్రేటుదే బాధ్యతయనియు సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి వక్కీలు రావు బహద్దరు అవసరాల రామారావుగారు క్రాసుపరీక్షచేయగా పైన చెప్పబడిన విషయములన్నియు మదరాసుసగరములోతప్ప తక్కిన అన్ని బోర్డులలోను సామాన్యముగా అమలులో పెట్టవలెననియు సాక్షి చెప్పెను.

ప్రశ్న—ఈరూల్సును అతిజాగ్రత్తగా అమలులో పెట్టు ఏఉద్యోగివైన మీకు తెలుసునా.

జవాబు—జవాబు చెప్పలేను.

ప్రశ్న—ఈరూల్సులో మీరు పండితులా.

జవాబు—ఎంతమాత్రముకాదు.

ప్రశ్న—ఈరూల్సును తాము అతిజాగ్రత్తగా అమలులో పెట్టితిమని చెప్పగలరా.

జవాబు—ఇప్పుడు నేను అమలులో పెట్టితినని గట్టిగా చెప్పలేను.

ప్రశ్న—పని తొందరలో మీరును, తదితర ఉద్యోగస్థులును యీరూల్సువిషయమై శ్రద్ధమాపకపోవచ్చును.

జవాబు—కావచ్చును. కాని మోసగించుటకు వీలనంత శ్రద్ధగా నుండెను.

బిసాయిగారి క్రాసుపరీక్ష పూర్తి అయిన తరువాత విచారణ నేటికిముగిసెను.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన ప్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను. నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను. ఎక్కువగా నున్నను. పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు. మద్రాసు.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	ఔషధాలు
రంగులు	ఎదువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదింప గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

There are splendid opportunities for educated young men . . .

For those keen young men who wish to improve their positions and brighten their future prospects the Indian Army Corps of Clerks offers excellent opportunities. Candidates selected will be enrolled as combatants, and will be liable for General Service. On enrolment they will be promoted to the rank of Havildar, Grade III.

Period of employment:—Duration of war and 12 months thereafter if services be so long required. Training:—A period of 2 to 3 months training at the I.A.C.C. Depot prior to posting to Military Headquarters offices.

Qualifications:—Age 17½ to 35 years and physically fit for General Service. A good knowledge of written and spoken English is essential and candidates must have passed Intermediate Examination, but specially promising Matriculates who can pass the prescribed test may be accepted.

In addition to good pay all men in the I.A.C.C. receive FREE accommodation, clothing, wholesome food, expert medical attention, and numerous privileges and concessions.

RATES OF PAY:—

Rank & Grade	Pay of Rank	Pay of Grade	Total
Havildar III Grade	Rs. 27/-	Rs. 38/-	Rs. 65/-
" II "	Rs. 27/-	Rs. 50/-	Rs. 77/-
" I "	Rs. 27/-	Rs. 60/-	Rs. 87/-
Jemadar	Rs. 75-5-100	Rs. 60/-	Rs. 135-5-160

Apply to the nearest address given below:—
BANGALORE : Cubbon Road.
MADRAS : Pudupet Lines, Mount Road, P. O.
COIMBATORE : Trichy Road.
TRICHINOPOLY : Madura Road.
TRIVANDRUM : Bharat Building, Railway Station Road.
BEZWADA : "Sorab Manor", Bunder Road.
ERNAKULAM: Sri Rama Varma Club Building, Cochin State.

CPU. 461 Size 12" × 9 mm

సరాజమత్స

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎన్స్లనేడ్, - - మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G. T. Madras.